RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 03 పేజీలు: 12 మంగళవారం 17 జూన్ 2025

# తొమ్మిది రోజుల్లో 9వేల కోట్లు ఇస్తాం



ప్రజా గొంతుక డెస్క్ రైతు భరోసా పథకం కింద వానాకాలం సీజన్‌కు సంబంధించిన పెట్టుబడి సాయం విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 70.11 లక్షల మంది రైతులకు చెందిన 1.49 లక్షల ఎకరాల సాగు యోగ్యమైన వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు విడుదల చేస్తూ కంప్యూటర్ బటన్ నొక్కారు. కేవలం 9 రోజుల్లో రైతులందరికీ మొత్తం రూ.9 వేల కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. తొలిరోజు సోమవారం 2 ఎకరాల లోపు 41,25,289 మంది రైతులకు రూ.2,349.83 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశారు. 39.16 లక్షల ఎకరాలకు గాను ఈ డబ్బులు జమయ్యాయి. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రాష్ట్రంలోని 1,034 వేదికల్లో కొత్తగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో వర్చువల్‌గా సంభాషించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రైతు భరోసా గురించిన ప్రకటన చేశారు.

# దాడికివస్తే ఎదుర్కొంటాం



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై, చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నాం..అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారుపార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుకు నోటీసులు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోంది. మొన్న కాళేశ్వరం కమిషన్ పేరుతో కేసీఆర్‌ను విచారణ చేశారు. నేడు కేటీఆర్‌ను ఏసీబీ విచారించింది. మేం వేధింపులకు భయపడే వాళ్లం కాదు...అని కవిత వ్యాఖ్యానించారురైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తుండగా, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలకు అమలుకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ విఫలతలపై ప్రజల నుండి వస్తున్న ఒత్తిడిని తప్పించుకునేందుకే బీఆర్ఎస్ నేతలపై నోటీసుల పేరుతో దృష్టి మళ్లింపుదిశగా చర్యలు తీసుకుంటున్నారని విమర్శించారు.

# పొంగులేటిపై పీసీసీ చీఫ్ సీరియస్..!



ప్రజా గొంతుక డెస్క్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీఎస్‌పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర స్థాయిలో స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి చేసిన ప్రకటన సరైనది కాదని, ఇలాంటి విషయాలు కేబినెట్‌లో చర్చించాల్సినవేనని గుర్తు చేశారు.ప్రభుత్వ వ్యవహారాల్లో ప్రతి అంశాన్ని కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోవాలి. కానీ, మంత్రి పొంగులేటి ముందుగానే ప్రకటన చేయడం తగదు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశాలపై మాట్లాడే ముందు జాగ్రత్తగా ఆలోచించాలి," అని మహేష్ గౌడ్ తెలిపారు.

# సంతోషిస్తున్నా.. గర్విస్తున్నా.

ప్రజా గొంతుక డెస్క్ విశాఖలో ఐసీసీ మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు నిర్వహించడంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.వరల్డ్ కప్ మ్యాచ్‌లకు విశాఖ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదిక కావడం సంతోషంగా ఉందని, గర్విస్తున్నానని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయి మహిళ క్రికెట్లను విశాఖకు వస్తున్నారని, వారందరిని స్వాగతిస్తున్నామన్నారు. ఇది ఆంధ్ర క్రికెట్ ప్రయాణంలో ఒక మైలు రాయి అని చెప్పారు



# వాట్సప్‌లో యాడ్స్..

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా వినియోగించే మెసేజింగ్ యాప్ వాట్సప్‌లో ఇకపై యాడ్స్ దర్శనమివ్వనున్నాయి.యాప్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి యాడ్స్ లేకుండా, ఉచితంగానే సేవలందించిన ఈ సంస్థ.. ఆదాయ ఆర్జనలో భాగంగా కొత్తగా ప్రకటనలకు శ్రీకారం చుడుతోంది. ఇకపై యాప్‌లోని అప్‌డేట్స్ ట్యాబ్‌లో అడ్వర్టైజ్‌మెంట్‌కు సంబంధించిన ఫీచర్లు తీసుకొస్తున్నట్లు తన బ్లాగ్ పోస్ట్‌లో వాట్సప్ పేర్కొంది.వాట్సప్‌లోని అప్‌డేట్స్ ట్యాబ్‌లో ఈ యాడ్స్‌కు సంబంధించిన ఫీచర్లు కనిపించనున్నాయి. అప్‌డేట్స్ ట్యాబ్‌లో ప్రస్తుతం ఛానెళ్లు, స్టేటస్ విభాగాల్లో ఇవి దర్శనం ఇవ్వనున్నాయి. యాప్ వాడేవారిలో 1.5 బిలియన్ల మంది రోజూ ఈ అప్‌డేట్స్ ట్యాబ్‌ను చూస్తుంటారని వాట్సప్ పేర్కొంది.




# మరింత వేగంగా యూపీఐ చెల్లింపులు



ప్రజా గొంతుక డెస్క్ యూపీఐ పేమెంట్స్ వ్యవస్థ వచ్చిన తర్వాత అన్నీ క్షణాల్లో జరిగిపోతున్నాయి. అయితే అందులో కూడా జెట్ స్పీడ్ రాబోతోంది. యూపీఐ పేమెంట్స్ కి పట్టే సమయాన్ని సగానికి సగం తగ్గించేందుకు సాఫ్ట్ వేర్ అప్ డేట్ అయింది. ఈరోజు (జూన్-16) నుంచే ఈ మార్పు అమలులోకి వచ్చింది.

# తెలంగాణకు కొత్తగా 7 నవోదయ విద్యాలయాలు

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా 7 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేసింది. అయితే ఈ కొత్త విద్యాలయాల ఏర్పాటుకు 2024 డిసెంబర్‌లో ఆమోదం తెలిపినప్పటికీ, నేడు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రెసిడెంట్ పత్రాలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 16:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో ఇళ్ళు లేని నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు నిరుపేద కుటుంబాలకు ప్రొజెటింగ్ లెటర్స్ బండారి గంగాధర్ ఆధ్వర్యంలో మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రెటరీ నగేష్ గారుల9 మంది లబ్ధిదారులు 1. దాసరి శ్యామల. 2.మంగళపర్తి మల్లమ్మ.3. ముప్పిడి పద్మ.4.బండారి వరలక్ష్మి.5. దాసరి రాణి.6. పిల్లి సుశీల.7. దొంతి రేణుక.8 మొనగారి నాగమణి 9.మొనగారి భవాని నిరుపేద కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ బండారి గంగాధర్ మాట్లాడుతూ ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం. ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతోంది..ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు కలలను సాకారం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతగానో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తలదాచుకునే ఇంటి కోసం భూమిని, నిర్మాణానికి ఆర్థికసహాయాన్ని అందిస్తోంది, అని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య,గుల్లయ్య గారి కిష్టయ్య,మాజీ ఎంపిటిసి మంగళపర్తి నాగయ్య, మంగళపర్తి అంజయ్య, గాండ్ల కిష్టయ్య, గుర్రాల బాలేష్, బండారి ఎల్లం, బబ్బురి మాణిక్యం,బొమ్మిడాల దశరథ, ముప్పిడి సత్తయ్య,పిల్లి సత్యనారాయణ, గాండ్ల ఆంజనేయులు, పిల్లి మధు, అందే నర్సింలు, కుమ్మరి నాగరాజు,బండారి సాయి కిరణ్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.









# శ్రీశ్రీశ్రీ దుర్గ భవాని జాతర ఉత్సవాలు.

పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్. బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 16 :

మెదక్ జిల్లా.చేగుంట మండలం, చందాయిపేట గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవంలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ అమ్మవారికి ఓడి బియ్యం మరియు మొక్కుబడి తీర్చుకొని కుటుంబ సమేతంగా దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి విచ్చేస్తున్న గ్రామాల ప్రజలందరికీ గ్రామం తరపున అందరికీ శుభాభివందనాలు ధన్యవాదాలు తెలిపారు.



# న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధి నియంత్రణ చేయవచ్చు. డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో టీబి వ్యాధి నివారణకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల టీబి వ్యాధి నియంత్రణ చేయవచ్చునని డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. అదేవిధంగా వారికీ న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టీబి భారీన పడిన బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ముఖ్యంగా టీబీ బాధితులు సరైన సమయంలో వ్యాధిని గుర్తించి చికిత్స చేసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ద్వారా టీబి వ్యాధిని నయం చేయవచ్చునని సూచించారు.మరియు ఐదు మంది టీబి పేషెంట్లకు హెల్త్ అసిస్టెంట్ హకీంపేట్ శ్రీనివాసరావు న్యూట్రిషన్ కిట్లను స్వయంగా ముందుకు తీసుకోని రావడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో స్వరూపరాణి,హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి,టీబి హెల్త్ విజిటర్ రాజు నాయక్,హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,సుజాత శిరాజ్, మెడికల్ స్టాఫ్,ప్రజలు,తుదితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చెయ్యాలి

ప్రజా గుంతక జూన్ 16 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ




సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు స్థానిక దేవరకొండ పట్టణం జాతీయ బిసి సంక్షేమ ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అలో విద్యార్థి చలోబడి అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం ఈ సందర్భంగా సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి గ్రామాలలో పట్టణాలలో ఉన్న ప్రభుత్వ స్కూళ్లను తల్లిదండ్రులు తోటి విద్యార్థులు అన్ని వర్గాల వారు స్కూళ్లలో పిల్లల్ని చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు ప్రభుత్వ స్కూల్లో అన్ని వసతులు సౌకర్యాలు కలిగినటువంటి అర్హత నైపుణ్యత కలిగి విద్యా ప్రమాణాలు ఉన్నవి అందరూ ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించి: హాలో విద్యార్థి చలోబడి అనే కార్యక్రమాన్ని తన వంతుగా అందరూ బాధ్యత వహించి ప్రభుత్వ బడులల్లో బలోపేతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అప్పం వీరయ్య పొన్నం వెంకటేష్ కానుగుల మోహన్ గడ్డం బిక్షమయ్య ఎండి ఖాదర్ బాబా గండూర్ లక్ష్మణ్ హెడ్మాస్టర్ చేరుపల్లి శ్రీనివాసులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి మేళ.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 16:



మెదక్ జిల్లా.శివంపేట మండలం కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం రోజున సిడిపిఓ మేడం ఆ దేశాల మేరకు అంగన్వాడీ మేళ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో రెండున్నర నుంచి ఐదు సంవత్సరాలు లోపు పిల్లల నమోదుకు పెంచే అవకాశాలు ఉంటాయని సిడిపిఓ గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో ఉండే మెటీరియల్ మొత్తం డిస్ప్లే చేయడం జరిగింది. దీని ద్వారా అక్కడికి వచ్చిన అందరికీ అంగన్వాడీలో ఈ విధంగా ఆటపాటల విద్య అందిస్తున్నారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషా మనోరబాద్ సూపర్వైజర్ మెహతా అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాల పంపిణీ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 16:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,నవంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామపంచాయతీ సెక్రటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి కందికొండ అశోక్ మరియు సురేందర్ రెడ్డి సీనియర్ నాయకులు మైముద్ కమిటీ సభ్యులు అశోక్,సురేందర్ రెడ్డి,గాలి సత్యనారాయణ,పాల్య జమున,జింక సత్తెమ్మ లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# కార్మిక శాఖ మంత్రి వివేక్ ను కలిసిన కర్క నాగరాజు

ప్రజా గొంతుక కూకట్ పల్లి



ఇటీవల మంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన జన హృదయ నేత, కార్మిక బంధువు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ గారిని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి వెంకటస్వామి ఆదర్శంగా తీసుకుని పేద ప్రజల కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ కార్యదర్శి కే.సురేష్, జాయింట్ సెక్రటరీ డి.వెంకటపతి,పోలేపల్లి శ్రీకాంత్,ఆర్గనైసింగ్ సెక్రటరీ యస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నదాన నిధికి రూ.50వేలు వితరణ

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)



ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన నిధికి గాను గట్టు మండలం బోయలగూడం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చంద్రశేఖర్ రెడ్డి శారదమ్మ స్మారకార్థం ఆయన కుమారుడు సురేందర్ రెడ్డిగారు సోమవారం 50,000 వేలు రూపాయలు దేవాలయానికి విరాళం అందజేశారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి దాతలకు దేవాలయ సిబ్బంది,అర్చకులు స్వామివారి శేష వస్త్రం, పుస్తకాన్ని బహుకరించారు.

# పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్న మహిళా నాయకురాలు... రమావత్ చందు శ్రీ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:16



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం ఏనెమీది తండ గ్రామ వాస్తవ్యులు అయినటువంటి మహిళా నాయకురాలు రమావత్ చందు శ్రీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

# ప్రధమ వర్ధంతి, కార్యక్రమంలో పాల్గొన్న నందికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ....ఆదాసు విక్రమ్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 16



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే,గా పోటీ చేసిన, అభ్యర్థి, ఎరుకల సంఘఎస్టీ నాయకుడు మా మిత్రుడు,కండెల శంకరన్న,ప్రధమ వర్ధంతి, కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు,వేసి ఘన నివాళులు అర్పించిన, నందికొండ మున్సిపాలిటీ,ఎమ్మార్పీఎస్,నాయకులు, ఆదాసు విక్రమ్,చిత్రం శ్యాము, తాళు ్చింతల ప్రభు, మా మిత్రుడు రాము, తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ మరుద్వతి అమ్మవారి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక

గోశిక స్వామి దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సోమవారం రోజున స్థానిక పద్మ వంశీ ఫంక్షన్ హాల్ నందు శ్రీశ్రీశ్రీ మరుద్వతి (మద్దెలమ్మ) అమ్మవారి దేవస్థాన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక స్వామి మాట్లాడుతూ చౌటుప్పల మున్సిపాలిటీలో మద్దెలమ్మ దేవాలయం 2018 వ సంవత్సరంలో నిర్మాణం జరుపుకొని ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో చౌటుప్పల పట్టణ ప్రజల నుండి అమ్మవారికి బోనాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయాన్ని నిర్మించుకొని చౌటుప్పల భక్తుల ఇంట ఇలవేల్పుగా మారడం జరిగిందని అన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పద్మశాలి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తిరందాసు ధనుంజయ విచ్చేసి మాట్లాడుతూ పద్మశాలీల కులదైవం మార్కండేయ స్వామి దేవాలయం ప్రక్కన సాయి శ్రీనివాస మణికంఠ కాలనీలో స్థాపించిన శ్రీ శ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో గత ఎనిమిది సంవత్సరాలుగా పూజ లు అందుకొని,ప్రజల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుకొని ఘనంగా నిర్వహిస్తున్న దేవస్థాన కమిటీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. తదనంతరం 15 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.శ్రీశ్రీశ్రీ మరుద్వతి (మద్దెలమ్మ) అమ్మవారి దేవస్థానం నూతన కమిటీ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, దేవాలయ అధ్యక్షులుగా. గుర్రం నరసింహ,ప్రధాన కార్యదర్శిగా.గోశిక అంజయ్య, కోశాధికారిగా.పిల్లలమర్రి యాదగిరి,ఉపాధ్యక్షులుగా. వనం రాజు,చిక్క నరహరి, సహాయ కార్యదర్శిగా. కందగట్ల ఆనంద్,గౌరవ సభ్యులుగా.సుంకి రవికుమార్,కడవేరు శంకరయ్య,కర్నాటి శ్రీనివాస్, గోశిక భాస్కర్,వేముల ధనంజయ,మహిళా సభ్యులుగా.కోడి వనిత,వనం జయశ్రీ,బడుగు పావని,గడ్డం పద్మ,గౌరవ సలహాదారులుగా. గోశిక సత్యనారాయణ, బడుగు శ్రీరాములు,గోశిక రవి, గోశిక అంజయ్య (గోరయ్య), గోశిక కరుణాకర్ లను ఎన్నుకోవడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తాళ్ళసింగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా పండుగ ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఎమ్మార్పీఎస్ తాళ్ళసింగారం గ్రామ శాఖ అధ్యక్షునిగా దొనకొండ కిరణ్ కుమార్,ఉపాధ్యక్షులుగా సుక్క నరసింహ,ప్రధాన కార్యదర్శి దొనకొండ అనిల్, సహాయ కార్యదర్శి దొనకొండ మధు, కోశాధికారి ఊదరి సురేష్ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దొనకొండ కృష్ణ, ఊదరి నరసింహ,సుక్కకృష్ణ, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ సురేష్, దొనకొండ కృష్ణ,ఊదరి మారయ్య,యాదయ్య, సంజీవ, దొనకొండ అనిల్, సుక్క విగ్నేష్,శంకరులు పాల్గొన్నారు..

# మా నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేస్తా సుగుణారెడ్డి

పోలీసులను హెచ్చరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేసే అవకాశం కల్పించాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన సుగుణరెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణరెడ్డి మాట్లాడుతూ... మా నాయకుడికి శు భాకాంక్షలు తెలియజేయడానికి వస్తే పోలీసులు అడ్డగించడంతో వాగ్వాదానికి దిగిన సుగుణ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి %ౚ% ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టు విక్రమార్క జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడానికి వెళ్లిన తరుణంలో.. పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలపడం కోసం కార్యకర్తలు నాయకులు రావడంతో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దాదాపు నాలుగు గంటలు వేచి ఉన్నప్పటికీ నాయకుడిని కలిసే అవకాశం పోలీసులు ఇవ్వకపోవడంతో.. పోలీసులతో వాగ్వాదానికి దిగి మరి ప్రజా నాయకుడు అయినటువంటి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సన్మానం చేయడం జరిగింది నిత్యం ప్రజా సేవలో నిమగ్నమౌతూ రాష్ట్ర అభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావడానికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగించాలని. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సుగుణ రెడ్డి తెలియజేశారు

# ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన అర్హులకే ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులుబండ శ్రీశైలం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మండలంలోని




ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలైన అర్హులకే ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం గట్టుపల మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు ఇవ్వకుండా, అనర్హులను ఎంపిక చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిరుపేదలైన కొంతమందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తూ, కాంగ్రెస్ నాయకుల హనుమాయులకు, వారి కార్యకర్తలకే ఇండ్లు కేటాయించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని నిబంధన ఉన్న గ్రామాల్లో ఏ ఒక్కరి కూడా ఇండ్లు కేటాయించలేదని ఆయన అన్నారు. గతంలో రైతు భరోసా పెండింగ్లో ఉన్నటువంటి వారికి, 2025 ఖరీఫ్ సీజన్ రైతు భరోసా రైతు ఖాతాలోని జమ చేయాలని ఆయన అన్నారు. రుణమాఫీ కానటువంటి రైతాంగానికి రుణమాఫీ చేసి తిరిగి పంటలు ఇవ్వాలని ఆయన అన్నారు. కొత్త పాసుబుక్ కలిగిన రైతాంగానికి నాబార్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా రుణం పరిమితిని పెంచి రైతులకు పంట రుణాలు అందించాలనిఇవ్వాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, , ఖమ్మం రాములు,అచ్చిన శ్రీనివాస్, ఎండి రబ్బాని, పెద్దగాని నరసింహ, రావుల నరసింహ, తెలుసూరి సైదులు,ముసుకు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకొరత తీర్చాలని

-అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేత,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16( ప్రజా గొంతుక ):






జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో  కలెక్టర్ కి జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల కొరత గురించి జోగులాంబ గద్వాల జిల్లా అఖిలపక్ష కమిటీ, జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక మరియు తల్లుల కమిటీ తరఫున విన్నపము.రాష్ట్రంలో దేశంలోనే విద్యాపరంగా వెనుకబడిన జిల్లాగా మన ప్రాంతం ఉండడం దుర దృష్టకరం. ముఖ్యంగా కేటి దొడ్డి, గట్టు మండలాలలో విద్యా శాతం అక్షరాస్యత తక్కువగా ఉండడం ఆందోళనకరం బాలల హక్కుల పరిరక్షణ వేదిక, అఖిలపక్ష కమిటీ విచారణలో కేటి దొడ్డి మండలంలో నూరు మంది ఉపాధ్యాయులు, గట్టు మండలంలో 80 మందికి పైగా ఇంకా కొన్ని మండలాలలో ఉపాధ్యాయులు కొరత ఉందని మీ దృష్టికి తీసుకు వస్తున్నాం. దానికి సంబంధించి సమాచారాన్ని మీ ముందు ఉంచుతున్నాము. ఈ రకంగా పరిశీలిస్తే మొత్తం జిల్లాలో 1500 మంది ఉపాధ్యాయుల కొరత  ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాం.అసలే ప్రభుత్వ బడులకు ప్రజలు తమ పిల్లలను పంపని పరిస్థితి, ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్ల పుట్టుకొచ్చి విపరిమితమైన ఫీజుల పెంపుదలతో పేదల నడ్డి విరుస్తు న్నారు. వాటి మీద సరైన పర్యవేక్ష ణ కావాల్సి ఉంది. ఫీజుల నియంత్రణ, విద్యాహక్కు చట్టం అమలుచేయడం లేదు. ప్రతి పాఠశాలలో 25% పేద విద్యార్థు లకు ఉచిత విద్య అమలుకు నోచుకోవడం లేదు. మౌలిక వసతులు లేవు, ఇన్చార్జి డిఈఓలతోనడుపుచున్నాము. ప్రభుత్వం పాఠశాలలో ఉపాధ్యా యుల కొరత పిల్లల సంఖ్య పరిపూర్ణంగా లేరు. కనుక ఉపాధ్యాయుల భర్తీ చేయని పరిస్థితి ఉంటే గతంలో మాదిరి విద్యా వాలంటరీలను తక్షణము అవసరాలకు అనుగుణంగా నియమించాలని కోరుచున్నాము. శాశ్వత పరిష్కారము చేయని పక్షంలో విద్య వాలంటీర్లను నియమించాలని విజ్ఞప్తి  చేస్తున్నాం.జోగులంబ జిల్లాలో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించుట. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేస్తున్న ఏకోపాధ్యాయ పాఠశాలలను తిరిగి తెరిపించుట.  ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించలేని పక్షంలో విద్యా వాలంటీర్లను నియమించుట.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు నాగరదొడ్డి వెంకట రాములు, చాకలి ఆంజనేయులు, ఆటో మక్బుల్, మాచర్ల ప్రకాష్, సిపిఎం వెంకటస్వామి, అతికూర్ రహిమాన్ మోహన్ రావు శంకర్ ప్రభాకర్, దండోరా ఆంజనేయులు, ఎస్పీ, హనుమంతు, నందిన్నె వీరన్న, అనిమిరెడ్డి, చిన్నపాడు ఆంజనేయులు ఎల్కూరు భాస్కర్, సాయికుమార్, జయన్న, విద్యార్థి నాయకులు యూనస్, తీర్మల్, చాందు పాషా, సవిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదన జాబితాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశంలో అబ్జర్వర్స్ శ్రీమతి పారిజాత నర్సింహ రెడ్డి, శ్రీ దుర్గం భాస్కర్ లతో కలిసి  మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి భూపతి రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను గుండెలో పెట్టుకునే పార్టీ కాబట్టి కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని కోరారు.ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.పార్టీ పదవులు అందినా, అందకపోయినా పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్య పడవద్దు ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండి గుర్తింపుని ఇస్తుందన్నారు.  ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,బ్లాక్ నాయకులు, డివిజన్ నాయకులు, మున్సిపల్ పరిధి నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025



# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్


కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ,కొంపల్లి మున్సిపాలిటీ , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ , జిహెచ్ఎమ్సీ డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షుల అభిప్రాయ సేకరణ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కో -ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి, దుర్గం భాస్కర్,జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సారెడ్డి భూపతి రెడ్డి లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు

# మల్దకల్ మండలంలో రైతు భవనము నందు భూ భారతి రెవెన్యూ సదస్సు...

ఎస్ ఝాన్సీ రాణి మండల తాసిల్దార్ఆధ్వర్యంలో
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16( ప్రజా గొంతుక):



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి.నర్సింలు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల మరియు మల్దకల్ మండలం కోఆర్డినేటర్ టి. పద్మ హాజరై మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో భూ సమస్యలు భూమిలేని నిరుపేద కూలి కుటుం బానికి చెందిన వారికి ప్రభుత్వ మిగులు భూములు ఒక కుటుం బానికి మూడు ఎకరాల భూమి ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని మరియు పట్ట భూమి ఇనామీ భూమి లావుని పట్టా సీలింగ్ భూమి ప్రభుత్వ భూమి పోడుభూమి వారసత్వం భూమి బాగా పంపకాలు సాదా బైనాము కొనుగోలు భూములు రిజిస్ట్రేషన్ కొనుగోలు దానం భూమి బహుమ తి భూమి పాస్ బుక్ లో కొంత భూమి ఎక్కి వేరే సర్వే నెంబర్ భూమి ఎక్కి లేకపోవడం కొత్త రికార్డులు ఎక్కలేదు మిస్సింగ్ భూములు సర్వే నెంబర్ ఎక్కింది కానీ వారి పేరు మీద ఎక్కలేదు మ్యుటేషన్ పెండింగు మరియు కొందరకు ఓఆర్సీ ఉన్న భూమి పట్టకాలేదు ఇలాంటి మొదలగు భూ సమస్యలతో కూడుకున్న సమస్యలను పలు గ్రామాల్లో గుర్తించిన విషయాలను భూభారతి రెవెన్యూ సదస్సులో వెంటనే పరిష్కారం చేయాలని రైతులను ఆఫీస్ చుట్టూ తిప్పుకోరాదని ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మండల తాసిల్దార్కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. రేషన్ కార్డు సమస్యలు గురించిపై తెలిపిన విషయాలను పురస్కరించుకొని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో రైతులతో మాట్లాడి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పైన మరియు భూమిలేని కూలి కుటుంబానికి చెందిన కూలీలను వారి సమస్యలను పైన అధ్యయనం చేసిన సమస్యలను పాంప్లేస్టు రూపంలో పాంప్లెంట్ తయారుచేసి మరియు మెమొండమును తయారుచేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి అనగా జాతీయ నాయకుల జయంతి లను పురస్కరించుకొని మరియు అక్టోబర్ 16 ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ మహిళ దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని ప్రపంచ వాతావరణ కాలుష్య దినోత్సవమును పురస్కరించుకొని మేడే కార్యక్రమంలో పురస్కరిం చుకొని ఇలా ఎన్నో పర్యాయాలు జిల్లా కలెక్టర్ మరియు అన్ని మండలాల తాసిల్దార్ లకు మెమోరాండాలు ఇచ్చి ఇట్టి మెమొరండాలను, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు చేరే విధంగా చేయడం జరిగింది ఇట్టి విషయంపై ఈరోజు తాసిల్దారు వారి పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు భూమిలేని నిరపేద కూలి కుటుంబాలకు చెందిన కూలీలు రేషన్కార్డుల్లో పేర్లు ఎక్కలేని కుటుంబాలు అందరూ పాల్గొనడం జరిగింది.



# శాశ్వత అన్నదాన నిధికి రూ.50వేల వితరణ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 16 (ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాశ్వత అన్నదాన నిధికి గాను గట్టు మండలం బోయలగూడం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చంద్రశేఖర్ రెడ్డి శారదమ్మ స్మారకార్థం ఆయన కుమారుడు సురేందర్ రెడ్డి సోమవారం రూ 50,000 దేవాలయానికి విరాళం అందజేశారు. అనంతరం దేవాలయంలో పూజలు నిర్వహించి దాతలకు దేవాలయ సిబ్బంది,అర్చకులు స్వామివారి శేష వస్త్రం, పుస్తకాన్ని బహుకరించారు.

# నిరుపేద కుటుంబాలకు అండగాకాంగ్రెస్ప్రభుత్వం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.
శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జూన్ 16:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మెదక్ జిల్లా శివంపేట మండలం కొత్తపేట రూప్ల తండాలో సోమవారం నాడుశివంపెట్ మండల సీనియర్ నాయకులు పులిమామిపులిమామిడి నవీన్ గుప్తా,ఆధ్వర్యములో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యంలో ఇండ్ల కోసం ఎదురు చూడవద్దని ఉద్దేశంతో పేదవాడు సొంతింటి కలను సాకారం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంపికైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని వారు వివరించారు.లబ్ధిదారులు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.గత పది సంవత్సరాలు బి ఆర్ఎస్ భుత్వం చేయలేని సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని వారు వివరించారు.అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని వారు అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,వైస్ చైర్మన్ నాయని వేణుగోపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ కాంతారావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు,కమలా పుల్ సింగ్,మండల పార్టీ నాయకులు వారాల గణేష్,రాఘవరెడ్డి,యువ నాయకులు బుర్ర మురళి గౌడ్,పెద్దపులి సతీష్,పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్,నాయకులు ,దుర్గ నాయక్,వంజరి గౌరీ శంకర్,ఇసు గారి అరుణ్,ఈసారపు రాజు గౌడ్,నారాయణ,కొత్తపేట శివరామ గౌడ్,లస్కరి ఆంజనేయులు,సోను,తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘాల లీడర్లకు శిక్షణ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 ( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రంలో మహిళా సంఘాల బలోపేతానికి రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సిబ్బంది సీనియర్ సి ఆర్ పి లు గ్రామ సంఘాల లీడర్లకు శిక్షణ ఇచ్చారు. మండల కేంద్రమైన రాజోలి గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర సెర్ఫ్ సిబ్బంది సీనియర్ సి.ఆర్.పిలు భాగ్యలక్ష్మి, కుసుమకుమారి లు గ్రామ సంఘం లీడర్లకు శిక్షణ ఇచ్చినట్లు ఏపిఎం మార్తమ్మ తెలిపారు. శిక్షణలో భాగంగా గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశాలు ఎలా నిర్వహించాలి, మహిళా సంఘాలను ఎలా అభివృద్ధి పరుచుకోవాలి తదితర అంశాలపై గ్రామ సంఘం లీడర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# జేఏసీ అడ్హాక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)







గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు,సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు.త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని,పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని,గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అడ్హాక్ కన్వీనర్లుగా పిల్లి రవి,మేకల శ్రీధర్,కంజర్ల భాస్కర్,జంగయ్య, వంగ రవీందర్,మురళి,కొండ గొర్ల శీను,అంకం సదానందం,రత్నాపురం పద్మారావు,చిలుక మారుతి.సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్,బాలరాజు,శ్రీనివాస్,దయాకర్ రెడ్డి,ములుగు సురేందర్,రాగల లక్ష్మణ్,పరశురాములు రాజు,విజయ్,సంతోష్ కుమార్,కృష్ణ,కనుకయ్య,రమేష్,తిరుపతి,మహేందర్,శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్,ప్రభాకర్,గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్,బాలరాజు,ఆంజనేయులు,రాజ్ మీరు, రాజేందర్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సొనగోని లక్ష్మమ్మకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



చండూరు మండల కేంద్రంలోని నేర్మ ట,గ్రామానికి చెందిన సొనగోని లక్ష్మమ్మకు మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇల్లు లేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికారులు నీకు గత 30 సంవత్సరముల నుండి గవర్నమెంట్ ఇల్లు ఇవ్వలేదు కనుక,తప్పకుండా ఇల్లు వస్తుందని వెరిఫికేషన్ చేసిన అధికారులు చెప్పడం జరిగింది. సొనగోని లక్ష్మమ్మకు సెంట్ భూమి కూడా లేదు ఆమెకు రాకుండా ధనవంతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి సర్వేలో ధనవంతులకు మాత్రమే మొదటి లిస్టులో ఇండ్లు మంజూరు చేసిందని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేసింది. మొదటి లిస్టులోనే సొనగోని లక్ష్మమ్మ పేరును పెట్టాలి కానీ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఈమె పేరు లేకుండా తొలగించడం పై గ్రామ ప్రజలు నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వలేదని ఆరోపణలు చేస్తున్నారు. ఆ యొక్క గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని చండూరు మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేసిన ఫలితం లేకుండా పోయిందని నేర్మ ట,గ్రామ ప్రజలు నిరుత్సాహంతో వెనుతిరిగి వెళ్లడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి ఇండ్లు ప్రభుత్వానికి తెలియపరచడం జరిగింది .కావున సొనగోని లక్ష్మమ్మకు 30 సంవత్సరాల నుండి ఇంతవరకు గవర్నమెంట్ ఇల్లు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటు అని గ్రామ ప్రజలు తెలియపరిచారు సర్వే చేసినటువంటి అధికారులను సస్పెండ్ చేసిఇంటి దగ్గర కూర్చోబెడితే వారికి అర్థమయి నిజమైన నిరుపేదలను గుర్తించి ఎవరికి ఇండ్లు ఇవ్వాలి ఎవరికి ఇవ్వొద్దని అర్థమవుతుందని గ్రామ ప్రజలు తెలియపరిచారు.

# వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ విహనుమంత్ రెడ్డి.

మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ తరపున మేమంటూ శాలువాతో సన్మానం.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 16:



వాలీబాల్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు ఎన్ వి హనుమంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనందునా హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే రవీందర్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వివేకానంద మెమొంటో శాల్వాలతో సన్మానించరు.ఈ సందర్భంగా తనతో పాటు కలిసి కూర్చొని మాట్లాడుతూ మెదక్ జిల్లా వాలీబాల్ క్రీడలకు పుట్టినిల్లుని గుర్తు చేశారు రానున్న రోజుల్లో వాలీబాల్ క్రీడాకారులను అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర జాతీయ స్థాయి వరకు రాణించే విధంగా తమ వంతు సహాయాన్ని అందించాలని కోరినట్లు తెలిపారు ఎన్ వి హనుమంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం వాలీబాల్ రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు సారధ్యంలో వాలీబాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియాకు ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాన్నని ఇదంతా రాష్ట్ర అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రత్యేక చొరవతోనే ఈ స్థాయికి చేరుకున్నట్లు గుర్తు చేశారు రాష్ట్రంలో వాలీబాల్ క్రీడాకారులకు మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా జిల్లా వాలీబాల్ అసోసియేషన్ల తో పాటు రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కూడా పనిచేస్తుందని తెలిపారు.

# వికసిత్ భారత్అమృత కాలంలో సేవ సుపరిపాలన

సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శివరాజ్ యాదవ్
తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 16 జూన్ 2025



ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ఏర్పాటుచేసిన మండల సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివ రాజు యాదవ్ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో వికసిత్ భారత్ అమృత కాలంలో సేవ ,సుపరిపాలన పేదల సంక్షేమానికై కొత్త ప్రయాణం ప్రారంభమైందన్నారు ప్రజా సంక్షేమం, ప్రజల జీవన సౌలభ్యం తో పాటు ప్రపంచంలో దేశ ప్రతిష్ఠను ఇనుమడింప చేయాలన్న భావన మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకానికి కేంద్ర బిందువుగా ఉంటుందన్నారు గత 11 నెలల ప్రధాని మోదీ గారు ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగడం మనం గర్వించదగ్గ విషయం అన్నారు,ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల పాలనపై బూత్ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ చేసిన అనేక సంస్కరణలు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను ప్రజలకు వివరించాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కర్రే యాదగిరి మండల ప్రధాన కార్యదర్శిలు పబోజు రాం బ్రహ్మచారి ,కొనేరాజు, యువమోర్చా నాయకులు చిలువేరు వెంకటేష్ గౌడ్ ,బూతు అధ్యక్షులు అల్పతి నాయక్, భాషావేన సుధాకర్, రాజశేఖర్ , రాజు గౌడ్ మహేష్ యాదవ్ మూడవత్ రవి నాయక్, అంకం నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## నూతన మంత్రిగా ఎన్నికైన గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి అభినందనలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ బొమ్మకు కళ్యాణ్


మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 16 జూన్ 2025
ప్రజా గొంతుక హైదరాబాద్,



తెలంగాణా రాష్ట్ర నూతన కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు , భూగర్భ శాస్త్ర గౌరవ శ్రీ వివేక్ వేంకటస్వామి నీ హైదరాబాద్ లోని తన నివాసం లో మర్యాద పూర్వకంగా కాలసి శాలువతోతో సత్కరించి అభినందనలు తేలియాజెసిన మాజీ కార్పొరేటర్ శ్రీ బొమ్మక్ కళ్యాణ్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంకా యువజన కాంగ్రెస్ నాయకులు, లిఅరవింద్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# పాతవారినే కొనసాగించాలి..

సిఐటియు డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా గొంతుక ):



ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో పనిచేసిన పారిశుద్ధ కార్మికులనే ప్రస్తుత విద్యా సంవత్సరం కూడా కొనసాగించాలని సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ప్రజావాణిలో కలెక్టర్ గకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులనే ప్రస్తుత విద్యా సంవత్సరం కూడా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు.గతంలో గ్రామ పంచాయతీల నుండి మున్సిపాలిటీ నుండి నిధులు రాకున్నా పాఠశాలలకు వారు సేవ చేశారని గుర్తు చేశారు. గత విద్యా సంవత్సరంలో వేతనాలలో కోత విధించిన విషయంలో ప్రశ్నించినం దుకు గాను మన్నాపురం లాంటి పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులను తొలగించి వారి స్థానంలో వేరే వారిని నియమించడం సరైనది కాదన్నారు. శ్రమకు తగ్గ వేతనాన్ని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన పాపానికి మమ్మల్ని ప్రశ్నిస్తావా అంటూ కార్మికులను తీసేయడం మంచి పద్ధతి కాదన్నారు. కార్మికులు ఎవరిని కూడా వ్యక్తిగతంగా విమర్శించ లేదని, మానవులు విసర్జించిన మల మూత్రాలను శుభ్రపరిచి,పాఠశాల ఆవరణలో విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడారని,అటువంటి కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే వేతనాలలో కోత విధించారని అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లినందుకు కక్ష సాధింపుగా కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. జాబ్ చార్ట్ లో లేని అనేక రకాల పనులను పాఠశాలలో కార్మికులతో చేయించుకుని, నిర్దాక్షిణ్యంగా వారిని తొలగించడం దుర్మార్గమన్నారు.కాబట్టి తక్షణమే తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పనిచేసిన కార్మికులకు సంబంధించిన నిధులను మహిళా సంఘాల ద్వారా కాకుండా నేరుగా కార్మికుల ఖాతాలోనే జమ చేయాలని డిమాండ్ చేశారు.మహిళా సంఘాలకు అప్పజెప్పడం వల్ల కొన్ని మహిళా సంఘాలు నిర్వహణ సరిగా లేక ఫ్రీజ్ కావడం,కొన్ని సంఘాలు సరిగా స్పందించకపోవడం,డబ్బులు ఇచ్చే సందర్భాల్లో ఇబ్బందులకు గురి చేయడం వంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. కావున మహిళా సంఘాలతో సంబంధం లేకుండా నేరుగా కార్మికుల ఖాతాలోనే నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రపరచడానికి అవసరమైన సామాగ్రిని కూడా ప్రభుత్వమే అందించాలనీ, ఇచ్చే తక్కువ వేతనంలో కూడా పాఠశాలలను పరిశుభ్రపరచడానికి అవసరమైన సామాగ్రిని కార్మికుల వేతనాల్లో నుండే తెచ్చుకోవాలంటే ఏలా సాధ్యమని ప్రశ్నించారు. అదేవిధంగా గత విద్యా సంవత్సరంలో అధికార యంత్రాంగం సమన్వయ లోపం కారణంగా ఆగిపోయిన ఒక నెల పెండింగ్ వేతనం కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

డిమాండ్లు

1. ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో పనిచేసేవారిని ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొనసాగించాలి
2. మహిళా సంఘాలకు సంబంధం లేకుండా నేరుగా కార్మికుల ఖాతాలలోనే నగదును జమ చేయాలి
3. గత విద్యా సంవత్సరం పెండింగ్లో ఉన్న ఒక నెల వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలి
4. పాఠశాలలను పరిశుభ్రపరచడానికి అవసరమైన సామాగ్రిని ప్రభుత్వమే ఇవ్వాలి
5. ప్రభుత్వం జాబ్ చార్ట్ లో పేర్కొన్న పనులు మాత్రమే కార్మికులతో చేయించాలి
6. పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పారిశుద్ధ్య కార్మికుల సంఘం పట్టణ అధ్యక్షుడు రఘు కార్మికులు రేణుక సువార్త హనీఫ బాలరాజు మల్లమ్మ గోవిందు షఫీ జయమ్మ లక్ష్మన్న బాల రాజు లక్ష్మి హాజురంబి ఉప్పేర్ నరసింహ సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలు

పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ కరువు ప్రజా గొంతుక న్యూస్ జూన్ 16 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



చుంచుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామవరం పంజాబ్ గడ్డ ఏరియాలో గృహావసరాల కోసం ఉద్దేశించిన గ్యాస్ సిలిండర్ల అక్రమ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వినియోగదారులు తమకు కావాల్సిన సిలిండర్‌ను బుక్ చేసుకుని, నిబంధనల ప్రకారం ఇంటి అవసరాలకు వాడుకోవాల్సి ఉండగా, చుంచుపల్లిలో మాత్రం ఈ నియమాలను తుంగలో తొక్కి, కూరగాయలు అమ్మినట్లు బహిరంగంగా గ్యాస్ సిలిండర్లు అమ్ముతున్నారు. దీనిపై పౌర సరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఈ అక్రమ దందా అడ్డూఅదుపు లేకుండా కొనసాగుతోంది.సాధారణంగా, ఒక గ్యాస్ సిలిండర్ కావాలంటే వినియోగదారుడు సంబంధిత గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకోవాలి. బుకింగ్ చేసుకున్న తర్వాత ఏజెన్సీ సిబ్బంది సిలిండర్‌ను ఇంటికి వచ్చి డెలివరీ చేయాలి. ఈ ప్రక్రియ వల్ల సిలిండర్ వినియోగంపై పారదర్శకత ఉంటుంది. అంతేకాకుండా, ఇది భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. కానీ, చుంచుపల్లి కార్పొరేషన్ పరిధిలోని రామవరం పంజాబ్ గడ్డ ఏరియాలో ఈ నిబంధనలు ఏవీ పాటించడం లేదు. ఎక్కడ పడితే అక్కడ, బహిరంగంగా సిలిండర్లను విక్రయిస్తున్నారు. ఇది గృహవినియోగదారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.అక్రమ విక్రయాల వల్ల కలిగే నష్టాలు ఈ అక్రమ విక్రయాల వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయి అక్రమంగా విక్రయించే సిలిండర్ల నాణ్యత, భద్రతకు ఎటువంటి హామీ ఉండదు. వీటి వల్ల గ్యాస్ లీకేజీలు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. మార్కెట్‌లో అక్రమంగా లభించే సిలిండర్లలో సరైన నిల్వ ఉండకపోవచ్చు. కొన్నిసార్లు ప్రమాదకరమైన మిశ్రమాలు కలిపి మోసం చేసే అవకాశం కూడా ఉంది.వినియోగదారులు అధిక ధరలకు సిలిండర్లు కొనుగోలు చేయాల్సి వస్తుంది. అంతేకాదు, అనధికారికంగా సిలిండర్లు కొనుగోలు చేయడం వల్ల చట్టపరమైన చిక్కులు కూడా ఎదురయ్యే అవకాశం ఉంది. సరైన మార్గంలో సిలిండర్లు విక్రయించకపోవడం వల్ల ప్రభుత్వం పన్నుల రూపంలో పొందే ఆదాయానికి గండి పడుతుంది.చుంచుపల్లిలో జరుగుతున్న ఈ అక్రమ దందాపై పౌర సరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించకపోవడం, అక్రమ విక్రయదారులపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే ఈ అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని, నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గృహావసరాలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీని క్రమబద్ధీకరించడం ద్వారా ప్రజలకు భద్రతతో కూడిన, నాణ్యమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది. ఈ విషయంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025

# గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి 20 ఫిర్యాదులు...

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా గొంతుక):



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో పిర్యాదు దారులు తమకు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరుగలేదని భావించి నప్పుడు తమ సమస్యను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుక వచ్చి పరిష్కరించుకోవచ్చి అనీ జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. ప్రజావాణి సందర్భంగా ఈ రోజు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి 20 పిర్యాదులు రాగా వాటినీ డి. ఎస్పీ, సర్కిల్ అధికారుల సమక్షంలో ఎస్పీ అర్జిదారుల నుండి స్వీకరించి, పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి గారు పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి సంబంధిత పిర్యాదుల పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించడం తో పాటు ఆయా పిర్యాదుల విచారణ , చేదన కై పలు సూచనలు చెయ్యడం జరిగింది. వచ్చిన పిర్యాదుల పై ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై రిపోర్టు పంపాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు.నేడు వచ్చి పిర్యాదులలోభూ వివాదాలకు సంబంధించి -12 పిర్యాదులు.ప్లాట్స్ కబ్జా కు సంబంధించి - 04 పిర్యాదులు గొడవకు సంబంధించి - 01,గర్ల్ మిస్సింగ్ కు సంబంధించి - 01 , ఇతర అంశాలకు సంబంధించి- 02 పిర్యాదులు రావడం జరిగింది అన్నారు.



# డిప్యూటీ జీఎం (పర్సనల్)గా గామలపాటి వెంకట మోహన్ రావు బాధ్యతలు స్వీకరణ

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 16 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియా డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)గా గామలపాటి వెంకట మోహన్ రావు 2025 జూన్ 16 సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇల్లందు ఏరియా డిప్యూటీ జీఎం (పర్సనల్)గా సేవలందించిన ఆయన బదిలీపై కొత్తగూడెం ఏరియాకు వచ్చారు.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బంది, జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ మోహన్ రావుకు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డిప్యూటీ జీఎం (పర్సనల్) గామలపాటి వెంకట మోహన్ రావు మాట్లాడుతూ.. అందరి పరస్పర సహకారంతో నిజాయితీగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఏరియాలోని పర్సనల్ డిపార్ట్మెంట్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, ఉద్యోగులు అనేకసార్లు కార్యాలయాలకు రాకుండానే వారి సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జీఎం (పర్సనల్) శ గామలపాటి వెంకట మోహన్ రావుతో పాటు, డివై పి.ఎం. గోవర్ధన హరీష్, సీనియర్ పీఓలు మజ్జి మురళి, మొహమ్మద్ మాథీన్ హుస్సైన్, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు ఏఐటీయూసీ యూనియన్ కె. సౌజన్య, ఐఎన్‌టీయూసీ యూనియన్ సిహెచ్. సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిలకనగర్మాలసంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా మాసశేఖర్

ప్రధాన కార్యదర్శిగా మంచినీళ్ళ శ్రీనివాస్‌లి కోశాధికారిగా కొంద్ర రాజు ఎన్నిక
ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి



16 జూన్ 2025 ఉప్పల్ డివిజన్లోని చిలక నగర్ మాల సంక్షేమ సంఘం భవనంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది మొదటగా చిలకనగర్ మాల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులుగా కోంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య ,నక్క సుందర్ ,కొంగర రామచంద్రం ఎన్నుకున్నారు .అనంతరం సంఘం నూతన అధ్యక్షులుగా మాస శేఖర్ ,ప్రధాన కార్యదర్శిగా మంచినీళ్ల శ్రీనివాస్ ,కోశాధికారిగా కొంద్ర కనకరాజు ,ఉపాధ్యక్షులుగా అనుముల వీరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది .ఇంకా ఈ కార్యక్రమంలో దేవుళ్ళ పురుషోత్తం ,పొడి శెట్టి కృష్ణ,రామకృష్ణ ,అల్లూరి థామస్, బెజ్జం రవికుమార్ మాస దామోదర్, మురళి తదితరులు పాల్గొనడం జరిగినది

# అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం ఘన విజయం

ప్రజా గొంతుక జూన్ 16 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా నిర్వహించిన బెల్ట్ అవార్డింగ్ కార్యక్రమం నిన్న అత్యంత ఉత్సాహంగా మరియు శాస్త్రీయంగా జరిగింది. దేవరకొండలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సీనియర్ కరాటే మాస్టర్లు, తల్లిదండ్రులు మరియు అభిమానులు హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో మా అకాడమీకి చెందిన పాత విద్యార్థులు మరియు కొత్త విద్యార్థులు అందరూ కరాటే యూనిఫామ్ ధరించి నిర్వహించిన బ్యాండ్ ర్యాలీతో బహుకంకణంగా ప్రారంభమైంది. శ్రమ, నియమం మరియు కరాటేలో ఉన్న పురోగతికి గుర్తుగా %జ%విద్యార్థులకు వారి బెల్ట్‌లు అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు:దేవరకొండ మాజీ జెడ్పీటీసీ సురేష్ గౌడ్ ,దేవరకొండ యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీ సుజిత్ కుమార్ మరియు వీరితో పాటు గౌరవనీయమైన సీనియర్ మాస్టర్లు కూడా హాజరయ్యారు:సెన్సీ విజయ్ కుమార్ గౌడ్మాస్టర్ విక్కీరంగు గణేష్ గౌడ్మాస్టర్ సాయి కుమార్మాస్టర్ గణేష్ నాయక్మాస్టర్ కేశవ్ గౌడ్మాస్టర్ మధుమాస్టర్ శివకృష్ణ గౌడ్మాస్టర్ రవిమాస్టర్ చింటూప్రతిష్టాత్మక అతిథులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, క్రీడలు, ఆత్మ నియంత్రణ, వ్యక్తిత్వ వికాసంలో కరాటే ఎంతగానోఉపయోగపడుతుందంటూ ప్రసంగించారు.అయుష్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ సెన్సై టీ. చైతన్య తల్లిదండ్రుల సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కరాటే ద్వారా శారీరక బలంతో పాటు, ఆత్మవిశ్వాసం, గౌరవం మరియు ఏకాగ్రత వంటి విలువలు పిల్లల్లో పెరుగుతాయని వివరించారు.కార్యక్రమం అనంతరం స్నేహ భోజనం మరియు స్మృతిచిత్రాల సెషన్లతో ఉత్సాహంగా ముగిసింది. ఇది అందరికీ ఒక స్మరణీయమైన రోజు అయ్యింది. అయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా“ఇక్కడే మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యం ప్రారంభమవుతుంది”

# ట్రినిటీ పాఠశాల లో స్టేషనరీ వ్యాపారాన్ని అరికట్టాలి

ట్రినిటీ గుర్తింపును రద్దు చేయాలి మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో ట్రినిటీ పాఠశాలలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్ స్టేషనరీ ఐటమ్స్ అమ్ముతున్నారు.విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తిగుళ్ళ శ్రీనివాస్ అన్నారు సోమవారం రోజున ట్రినిటి ప్రవేటు విద్యా సంస్థ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేట్ విద్యాసంస్థలు అక్రమంగా లు అమ్ముతూ లక్షల రూపాయలు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారు తరచుగా అంతేకాకుండా 15000 నుంచి 35000 వరకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ పేరుతో వారి యొక్క కళాశాల పాఠశాల పేర్లు ముద్రించి అమ్ముతున్నారు.ఇలా తరచుగా జరుగుతున్నటువంటి పాఠశాల కళాశాలల పైన ఎటువంటి విద్యాశాఖ అధికారులు కానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ ఇప్పటివరకు జోక్యం చేసుకోకుండా నిద్రిస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి ఎంఈఓ గారు ప్రైవేట్ స్కూళ్లకు కొమ్ము కాస్తూ స్టేషనరీ వ్యాపారని నడుపుతున్న గాని నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారు మండలంలో ఉన్నటువంటి విద్యాధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి స్టేషనరీ వ్యాపారం నరికట్టాలి చేయని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కార్యాలయం జిల్లా విద్యాధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సాతిరి మనోజ్ మండల ఉపాధ్యక్షుడు దోనూరు శ్రావణ్ ,బండారి విక్రమ్, మండల కమిటీ సభ్యులు,మణికంఠ,సందీప్ ,జయంత్ ,రాము,మహేష్,శ్రావణ్ ,తదితరులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 36వార్డులోబిజెపిపట్టణఅధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి11 ఏళ్ల పాలన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అభ్యర్థి బలిగెర శివారెడ్డి హాజరై మాట్లాడుతూ..
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా గొంతుక ):



కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వస్తున్న రేషన్ బియ్యం గురించి, హెల్త్ కార్డుల గురించి వివరించారు..పేదల సంక్షేమానికి నరేంద్ర మోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వర్షాకాలం విపత్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధానిమంత్రి నరేంద్ర మోడి దూర దృష్టితో పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు..స్వచ్ఛ భారత్ కింద 12 కోట్ల పైగా మరుగు దొడ్ల నిర్మాణం చేయించడం జరిగిందని దేశంలో మారుమూల ప్రదేశానికి వెళ్ళిన సబ్సిడీతో కూడిన ఎరువులు విరివిగా దొరుకుతున్నాయని అన్నారు.సైన్యానికి సంబంధించిన సదుపాయాలు సమకూర్చడంలో నాలుగు చాలా ఇబ్బందికర పరిస్తితుల నుంచి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రక్షణ రంగానికి అత్యధిక నిధులను కేటాయించి దేశ భద్రత పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధిని తెలియజేసారు. అనంతరం వార్డులో మొక్కలు నాటడం జరిగింది..ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు,జిల్లా ఓబీసీ మోర్చా.. అధ్యక్షుడు దేవదాస్, బిజెపి సీనియర్ నాయకులు డబ్బులేటి నరసింహ, ఢిల్లీవాల కృష్ణ ,మోహన్ రెడ్డి ,నరసింహ శెట్టి వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# అనుమానాస్పద వ్యక్తి నుండి 30 గ్రాముల గంజాయి పట్టివేత

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 16 జూన్ 2025




15.06.2025 నాడు సమయం సాయంత్రం 6 గంటలకు, హనుమాన్ నగర్ చెంగిచర్ల లో మేడిపల్లి పోలీస్ మరియు మల్కాజ్గిరి ఎస్ఓటి వారు పెట్రోలింగ్ చేస్తుండగా అనుమనుస్పదంగా ఒక వ్యక్తి కనిపించగా వెంటనే మేడిపల్లి పోలీస్ వారు అతడిని పట్టుకొని అతని దగ్గర ఉన్న కవర్ ను చెక్ చేయగా అతని దగ్గర 30 గ్రాముల గంజాయి దొరికినది. వెంటనే అతడిని పోలీసులకు విచారించగా అతని పేరు అదిల్ తండ్రి పేరు ఉస్మాన్ వయసు 36 సంవత్సరాలు దాకా ఉంటుంది. అతడు ప్రస్తుతం చెంగిచెర్ల లేబర్ ఓసిసి కాలనీ చెంది వ్యక్తి కలకత్తా వాసి తెలిసినది . పట్టుబడినగంజాయి ని మహారాష్ట్ర నుండి మేకలు తీసుకవచ్చే వ్యక్తి దగ్గర నుండి తీసుకొన్నాడు అని తెల్పినాడు. వెంటనే అతడిని అదుపులోనికి తీసుకోని 30 గ్రాముల గంజాయి ని స్వాధీనపర్చుకొని అతడిని రిమాండ్ చేయడం జరిగినది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మంత్రి ని కలిసిన జోగులాంబ గద్వాలజిల్లాముదిరాజ్నాయకులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా గొంతుక ):

హైదరాబాద్ లోని అంబేద్కర్ సచివాలయంలోని తన ఛాంబర్ లో పశు సంవర్ధక,మత్స్య,క్రీడలు,యువజన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా .డా.వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు... కబీర్ దాస్ నరసింహులు,గద్వాల్ తాలూకా అధ్యక్షులు ఎన్టీఆర్, జగదీష్,గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు,చాపల చిన్న తదితరులు ఉన్నారు.



# ప్రజావాణికి 55 ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా గొంతుక):

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 55 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బిసిలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు.బిసిలకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలను కోవాడాని తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో 80 శాతం బిసిలు ఉన్నారు వారికి నష్టం చేస్తే బిసిల చూస్తు ఊరు కోరురని ఏన్నికలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పుతారని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ వర్గానికి న్యాయం చేయడం లేదు 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పథకం అమలు చేయడం లేదు తులం బంగారం లేదు ఆసరా పెన్షన్లు 4 వేలు లేదు ప్రతీ మహిళకు 2500 లేదు రైతు భీమా లేదు 500 లకు గ్యాస్ లేదు రాజీవ్ వికాస అనేక వేల మంది నిరుద్యోగులను మోసం చేసారు జూన్ 2 న నిరుద్యోగులకు కార్డులు ఇస్తామని చెప్పారు దాని విషయం మర్చిపోయరు. నిరుద్యోగులు బ్యాంక్ ల ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ఏది ఏమైనా బిసి రిజిస్ట్రేషన్ 42 శాతం అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని ఎడల బిసిలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# మన కాలపు సైన్స్ మ్యాన్ కంచ కట్టయ్య...

– జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 16 (ప్రజా గొంతుక ):



ఈదేశంలో మనుషులకే కాదు వృతులకు సైతం స్థాయిని ఆపాదించిన కుల వ్యవస్థ,శ్రమ చేయకుండా కేవలం కుర్చిండి తమ పబ్బం గడుపుకునేవారిని గొప్ప వారిగా కీర్తించిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు.గుడ్ షెపర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్,పాపయ్య పేట గ్రామము, చెన్నారావు పేట మండలం, వరంగల్ జిల్లా నందు కంచ ఐలయ్య సోదరుడు కంచ కట్టయ్య యాది సభలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పాల్గొని ఆయన చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ మెజారిటీగా ఉన్న దేశ మూలవాసుల పనులకు విలువలేకుండా పొయిందని,నిజానికి బహుజనుల పనితీరు వెనుకల సైన్స్ ఉందని,దానిని గుర్తించడానికి బ్రహ్మణ మేధో సమూహాలు మోహం చాటేశాయని సరితమ్మ గుర్తు చేశారు.వీరితోపాటు మాజీ ఎంపి టిపిసిసి ప్రచార కమీటీ చైర్మెన్ మధుయాష్కి గౌడ్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్. తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# చర్లమండల విద్యుత్ సంస్థకు చెందిన అధికారు ల కొత్త ఫోన్ నెంబర్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల టీజీఎన్పీడీసీఎల్ విద్యుత్ సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది. సబ్స్టేషన్ల ఫోన్ నెంబర్లు మారినవి కొత్త ఫోన్ నెంబర్లు ఈరోజు నుంచి అనగా 15.06.2025 నుండి అందుబాటులోకి వచ్చాయి కావున చర్ల మండలంలోని మీడియా మిత్రులు, విద్యుత్ వినియోగదారులు ఎలాంటి సమస్యలున్న మారిన ఈ క్రొత్త నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.

1.డి ఇ/భద్రాచలం- 8712486022.
2.ఏ డి ఇ/చర్ల- 8712486052.
3.ఏ ఇ/చర్ల- 8712486053.
4.సబ్ ఇంజనీర్/చర్ల - 8500414077.
5.సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్/చర్ల -8712486054
.
6.లైన్ మెన్/చర్ల - 8712486057.
7.లైన్ మెన్/సత్యనారణ పురం- 8712486058.
8.లైన్ మెన్/తేగడ- 8712486059.
9.చర్ల సబ్ స్టేషన్ - 8712486061.
10.సత్యనారాణపురం సబ్స్టేషన్-8712486062.

NPD
TSNPDCL




# వరంగల్ కమిషనర్,కలెక్టర్ ను కలిసిన ఏఐటీయూసీ సంఘ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ చహత్ బాజ్ పేయి ఐ.ఏ.ఎస్.ను మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల-కార్యసంఘం ఏఐటియుసి అనుబంధం నాయకులు వెల్పుల సారంగపాణి,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా అద్యక్షులు వేల్పుల ధర్మరాజు,జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,ఎఐటియుసి హనుమకొండ జిల్లా సభ్యులు పూర్ణచందర్,హనుమకొండ జిల్లా ప్రదాన కార్యదర్శి బుక్ ఏలియా,ఎస్.కె.షమీమ్,మూర్తి రాజు,బైరబోయిన గట్టయ్య, ఆజమ్ కలిసి పుష్ప గుచ్చము ఇచ్చి స్వీట్స్ ఇచ్చి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు,ఉద్యోగులు పైన ప్రేమ,అభినందనలు ఉండాలని వేల్పుల సారంగపాణి కమిషనర్ మేడం కు విన్నమించారు.

# అంబేద్కర్ నగర్ గుడి స్థలం కబ్జా దారులపై చట్టపరమైనచర్యలు తీసుకోగలరు .. అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు

మేడిపల్లి మండలం 16 జూన్ 2025



బోడుప్పల్ అంబేద్కర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం
(రి.నెం. 7762/2001)

బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని 12వ డివిజన్ నందు అంబేద్కర్ కాలనీకి చెందిన బస్తీ వాసులు గత 30 సంవత్సరాలుగా బస్తి దావకానికి పక్కన ఉన్న 300 గజాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నారు. కానీ కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రి ఫ్రీ కాస్ట్ వాల్స్ నిర్మించారు .ఈ విషయమే గతంలో 12 .5 2025 రోజున స్థానిక కమిషనర్ ,ఎమ్మార్వో కు ఫిర్యాదు చేయడం జరిగినది. ఫిర్యాదు తీసుకున్న మున్సిపల్ అధికారులు ఫ్రీ కాస్ట్ వాల్స్ ను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగినది. అనంతరంకబ్జాదారులైన ఫోర్జరీ పత్రాలు అక్రమ ఇంటి నిర్మాణాలు సృష్టించి మళ్లీ నిర్మాణాలు చేపడుతూ కాలనీవాసులకు భయభ్రాంతులను గురిచేస్తున్నారు .కావున అట్టి కబ్జాకదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కబ్జాదారుల నుండి గత 30సంవత్సరాలుగా కాపాడుకుంటూ వస్తున్న 300 గజాల స్థలాన్ని కాలనీలో కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు

# విద్యార్థుల సమస్యలను తీర్చిన యువ నాయకుడు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎల్కంటి వినోద్ కుమార్.
వినోద్ కుమార్ ని అభినందించిన ఉపాధ్యాయుల విద్యార్థుల, విద్యార్థినిలు.
శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్,జూన్ 16:

మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయులు నీళ్లు మరియు వంట వాళ్ళు లేరు చెప్పడంతో వారి కోరిక మేరకు పాఠశాలను సందర్శించడం జరిగింది.పిల్లలకు నీళ్లు వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు ఎల్కంటి వినోద్ ముదిరాజ్ స్పందించి సుమారుగా 5,000 వేల రూపాయలు కేబుల్, సాటర్, పైపు, అదే విధంగా అంగన్వాడీ కీ కరెంట్ బోర్డు తన సొంత నగదు ఇవ్వడం జరిగింది. పాఠశాల తరుపున వినోద్ ముదిరాజ్ కి ధన్యవాదాలు తెలిపిన పాఠశాల విద్యార్థిని విద్యార్థులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పనుతుల దత్తు,మాస్కూరి సత్య నారాయణ, గడ్డం సతీష్, స్కూల్ చైర్మన్ తాటి శ్రీనివాస్, సూరారం యాదగిరి, ఉపాధ్యాయులు పిల్లలు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మండల సూర్య రేఖ రిపోర్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 16:



మెదక్ జిల్లా. శివంపేట మండల సూర్య రేఖ రిపోర్టర్ దొడ్లే సంతోష్ జన్మదినం సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎంజి యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ జారీ



ప్రత్యక్ష ప్రజాగొంతుక న్యూస్/ రాయికల్ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ(రి) తరపున సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాములను ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రాలను సమర్పించగా సనుకూలంగా స్పందించి అక్రిడేషన్ కార్డు కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజులో మానవత దృక్పథంతో 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము ప్రొసీడింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ (రి)సభ్యులు నాగిరెడ్డి రఘుపతి,వాసం లింబాద్రి, అందె రంజిత్,ఉరుమడ్ల సంజీవ్, చెట్పపల్లి మారుతి,జవ్వాజి నర్సగౌడ్, లవకుమార్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025

# నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై చర్యలు చేపట్టాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఫీజుల దోపిడిని అరికట్టండి విద్యార్థులకు, తల్లిదండ్రులకు న్యాయం చేయాలి.జిల్లా ఉన్నత అధికారులకు సామాజిక కార్యకర్త , న్యాయవాది కర్నె రవి వినతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు ఏజెన్సీ ఏరియాలోని మణుగూరు సబ్ డివిజన్ వ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని సామాజిక కార్యకర్త , న్యాయవాది కర్నె రవి డిమాండ్ చేశారు.సోమవారం ఈమెరకు ఆయన జిల్లా ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 12 నుంచి పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయని మణుగూరు పట్టణంతోపాటు సబ్ డివిజన్ లో విద్యాహక్కు చట్టం పాటించకుండా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి కార్పొరేట్, ప్రైవేటు వద్యాసంస్థలు నిబంధనలకు విరుద్దంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఫీజు వివరాలను నోటీసు బోర్డులో అతికించి అందరికీ తెలియజేసే విధంగా ఉండాల్సి ఉండగా ఏ ఒక్క పాఠశాలో కూడా పాటించడంలేదన్నారు. అలాగే గుర్తింపు లేని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి విద్యను వ్యాపారమయం చేశారన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘుంచి విద్యా చట్టాన్ని అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి తప్పుడు ప్రచారాలు చేస్తూ లాభార్జనే తమ ధ్యేయంగా ప్రైవేట్ విద్యావ్యవస్థ కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పుస్తకాలు, దుస్తులు కూడా విద్యాసంస్థల్లో పెట్టి వ్యాపారం కొనసాగిస్తుంటే విద్యాధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గుర్తింపులేని ప్రైవేటు విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే భీనామీ పేర్లతో మెడికల్ షాపును నిర్వహిస్తున్న యజమానులు సదరు దుకాణంలో మందులను విక్రయించడంతో పాటు పెద్ద ఎత్తున ప్రైవేట్ పాఠశాలలకు చెందిన నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ దోపిడీకి తెర లేపారని ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే ఆ దుకాణం లైసెన్స్ ను ప్రిజ్ చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాల దోపిడీపై తక్షణమే చర్యలను కోరుతూ జిల్లా కలెక్టర్, ఐ.టి.డి.ఏ. ప్రాజెక్ట్ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి,పోలిస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ,జిల్లా సేల్స్ ట్యాక్స్ అధికారి, కమర్షియల్స్ ట్యాక్స్ అధికారి ని స్వయంగా కలసి పిర్యాదు చేసామని రవి పేర్కొన్నారు.కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ల పేరుతో దోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా జిల్లా విద్యాశాఖ అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పాఠ్య పుస్తకాలు యూనిఫారం వ్యాపారం చేస్తున్న విద్యా సంస్థలను సీజ్ చేయాలని తెలిపారు. కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలు అర్హత పరీక్ష పేరుతో అడ్మిషన్లు నిర్వహిస్తూ వ్యాపారం ముసుగులో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు వేలాది రూపాయలు విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారని అన్నారు. పలు కార్పొరేట్ ప్రయివేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నా పట్టించుకోలేదని మండి పడ్డారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఫీజులను నియంత్రించాలని, ఈ మేరకు ఆయా మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని లేకపోతే మరింత ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బండారు నరసింహారావు మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్....





ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం జిల్లా మధిర ఎర్రుపాలెం మండలం పరిధిలోని రైతు వేదిక లో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ సందేశ కార్యక్రమంలో రైతులతో కలిసి బండారు నరసింహారావు గారు వీక్షించారు.ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు. రైతు పండించిన సన్నధాన్యానికి రూ.5వందల బోనస్ రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండారు నరసింహారావు అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర,ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అద్యక్షులు సూరంశెట్టి కిషోర్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర ఎర్రుపాలెం మండల తహసీల్దార్ లు ఆర్ రాంబాబు ఉషాశారద నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు







ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క జన్మదినం కార్యక్రమం పురస్కరించుకొని తొండల గోపవరం పంచాయతీ పరిధిలో తోర్లపాడు గ్రామంలో భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ కన్న%శీ% సాహెబ్ చేబ్రోలు కృష్ణ నరేడ్ల వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ హాజరై కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారుఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంక్ డైరెక్టర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా ఉపసభాపతిగా ప్రతిపక్ష నాయకునిగా నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతూ మరోవైపు కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను భుజాన వేసుకొని సుదీర్ఘ పాదయాత్ర ద్వారా నేడు ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తీసుకొచ్చినటువంటి మన ప్రియతమ నాయకులు మల్లు భట్టి విక్రమార్క భవిష్యత్తులో అత్యున్నతమైనటువంటి పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ కాశీపోయిన శ్రీనివాసరావు కాశి బోయిన సీతయ్య కాశిబోయిన నానిశేషుకుమార్ చేబ్రోలు బాబు వేల్పుల ప్రవీణ్ షేక్ ఉద్దండు వేల్పుల సత్యనారాయణ వేల్పుల సాంబయ్య వేల్పుల సురేష్ రాంబాబు తాళ్లూరి సందీప్ కాశి బోయిన రామకృష్ణ చేబ్రోలు లోకేష్ పెసరమల్లి వెంకటేష్ ఐలపోగు నాగేశ్వరావు తలుపుల బిక్షమయ్య ఐలపోగు కాటయ్య కాశిబోయిన కొండయ్య చేబ్రోలు బాబురావు కాశి బోయిన ఆకాష్ మేడేపల్లి మాధవరావు మరిది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం





మహమ్మదాబాద్ జూన్16 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం రైతుల యొక్క ఏండ్ల నాటి భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారత్ చట్టం వచ్చిందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు, మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించిన రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రైతుల భూ సమస్యలు పరిష్కారం కాక కోర్టు చుట్టూ తిరిగి డబ్బులు సమయం వృధా అయ్యాయి కానీ భూ సమస్యలు పరిష్కారం కాలేదు, అందుకే భూమి ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించాలని సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని రైతులకు తెలిపారు, భూభారతి చట్టంతో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది కనుక భూ సమస్యలు కలిగిన రైతులు ఈ భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు, అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు కు శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో, నరేందర్ రెడ్డి,ఆర్ ఐ అహమ్మద్, ఏవో నరేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి , మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కే యం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రాంగ్య నాయక్, అనంతయ్య గుప్త, వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## సిపిఐ శాఖ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోలు






ప్రజా గొంతుక /శంషాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో సోమవారం నాడు సిపిఐ పార్టీ శాఖ మహాసభ ఘనంగా నిర్వహించబడింది. ఈ మహాసభ సందర్భంగా నూతన శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అన్నెపు ప్రభు శాఖ కార్యదర్శిగా, హరి సహాయక కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టారు.సభకు శంషాబాద్ మండల కార్యదర్శి, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రా గిరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, బి ఓ సి రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నెపు ప్రభు, బి ఓ సి మండల కార్యదర్శి రాజు హాజరయ్యారు. ప్రైవేటీకరణ పెరుగుతున్న ఈ సమయంలో, వాస్తవ సమస్యలపై ప్రజా ఉద్యమాలు ఒక్కటే మార్గం," అని పేర్కొన్నారు.ఆర్. యాదగిరి మాట్లాడుతూ "శాశ్వత ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కార్మికుల హక్కులు క్షీణిస్తున్నాయి. ప్రభుత్వాలు కార్మికులకు దూరంగా వ్యవహరిస్తున్నాయి. పోరాటమే పరిష్కారం," అని తెలిపారు.నూతనంగా శాఖ కార్యదర్శిగా ఎన్నికైన అన్నెపు ప్రభు మాట్లాడుతూ %-% "పార్టీపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పనిచేస్తాం. శంషాబాద్ ప్రాంత సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. బలమైన శాఖగా పనిచేయాలన్న సంకల్పంతో ముందడుగు,వేస్తున్నాం,"అన్నారు.సమావేశంలో కాలనీల మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా లోపాలు, డ్రైనేజ్ సమస్యలు, వృద్ధుల పెన్షన్లు, యువత నిరుద్యోగం వంటి అంశాలపై తీవ్రంగా చర్చ జరిపారు. అలాగే పార్టీ బలోపేతం, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రత్యామ్నాయ రాజకీయాలపై వ్యూహరచన జరిగింది.మహాసభ ముగింపులో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయగా, హాజరైన నేతలు వారిని అభినందించారు. ప్రతి కార్యకర్త ప్రజలతో కలసి పని చేసి, ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## బిఆర్ఎస్ పార్టీకి రాములు ముదిరాజ్ మరణంతో తీరని లోటు మాజీమంత్రి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) మహేశ్వరం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం తుమ్మలూర్ గ్రామానికి చెందిన రాజమోని.రాజు ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు రాజమోని.రాములు ముదిరాజ్ మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు లిపి.సబితా ఇంద్రారెడ్డి హుటాహుటిన తుమ్మలూర్ గ్రామం చేరుకుని రాములు పార్థీవ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నాన్న లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని రాజు ఓదార్చారు...మాజీ మంత్రి తో పాటు పాటు మహేశ్వరం మండలం పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే.పాండు యాదవ్ ,వైస్ చైర్మన్ దేవరపల్లి. వెంకటేశ్వర రెడ్డి ,మహేశ్వరం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్ ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోచారం.సుధాకర్ రెడ్డి ,కర్రోళ్ల చెంద్రయ్య ,జాన్ రెడ్డి ,దేవుల నాయక్ ,మిద్దె.విద్యాకర్ ,మాజీ సర్పంచ్లు మంత్రి రాజేష్ ,గాదె.థామస్ రెడ్డి ,మాజీ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ ,పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని. ప్రభాకర్,గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణా యాదవ్,శివ,తుమ్మలూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..



## సొంత డబ్బులతో డ్రైనేజీ పనులకు శ్రీకారం

కడ్తాల్, జూన్ 14 (ప్రజా గొంతుక ప్రతినిధి):కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామంలో గ్రామాభివృద్ధికి దోహదం చేయాలన్న తపనతో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తన సొంత డబ్బులతో 100 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ అభినందనీయం కార్యక్రమాన్ని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్వయంగా ప్రారంభించి ప్రశంసలతో ముంచెత్తారు.సేవా మార్గమే అభివృద్ధికి పునాది"ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "కోట్ల ఆస్తులు ఉన్న వారు గ్రామాభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా చూస్తుంటే, శ్రీనివాస్ గౌడ్ తన సంపాదనలోంచి గ్రామానికి సేవలందిస్తున్న తత్పరత ప్రశంసనీయం" అన్నారు. ఇటువంటి నాయకులు గ్రామాల్లో పెరిగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విశిష్టులుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన, సాయిలు, రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మంజుల, చంద్రమౌళి, ఉపసర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు మహేందర్ గౌడ్, జనీల్ కుమార్, యాదగిరి, నాయకులు కృష్ణయ్య, చందు, మల్లేష్, సాయిలు, నరేష్, జంగయ్య, రాజేందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల అభిప్రాయం ప్రకారం "అందరూ ఊహించని విధంగా సొంత డబ్బులతో పని చేపట్టడం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుంది."



## ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులకు భోజనాలు ఏర్పాటు

ప్రజా గొంతుక /హైదరాబాద్ జూన్/ 16రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ శ్రేణులకు భోజనం ఏర్పాటు చేశారు.ఏసీబీ అధికారులు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుపై కేసు నమోదు చేసి విచారణకు పిలిచిన నేపథ్యంలో ఆయనకు సంఘీభావం తెలిపేందుకు గాను రాష్ట్రం నలుమూలల నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులు సోమవారం తెలంగాణ భవన్ కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.తెలంగాణ భవన్, ఏసీబీ డైరెక్టరేట్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసానికి కొద్ది దూరంలోనే ఉన్నాయి.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులను తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేశారు.శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్,వనమా వెంకటేశ్వర రావు,ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, ఖమ్మం డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం,బచ్చు విజయ్ కుమార్,పగడాల నాగరాజు,వనమా రాఘవ,సుదర్శనం రంగనాథ్, సంజీవ్ నాయక్ తదితర ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎంపీ రవిచంద్ర ఇంట్లో భోజనం చేశారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేట్ పాఠశాలాల్లో ఉచిత విద్యను అందించాలి




ప్రజాగొంతుక/మహబూబాబాద్/జూన్/16మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేట్ పాఠశాలల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించి ఉచిత విద్యను అందించాలి అని,మహబూబాబాద్జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా నేతలతో కలసి వినతి పత్రం అందించిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ మాట్లాడుతూ రాత్రానకా పగలనక నిరంతరం వార్తల కోసం తిరుగుతూ,ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా అందరి శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు తప్పకుండా కల్పించాలని,మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రయివేటు పాఠశాలల్లో ఉచిత విద్యా భోధన అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్ కు,జిల్లా విద్యా శాఖా అధికారి రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందించామని తెలిపారు.ఇటీవల తమ %టూజేఖ% ఎన్యుజే ఇండియా పోరాటంతో ములుగు జిల్లా కమిటీ అక్కడి జర్నలిస్టుల పిల్లలకు వందశాతం ఫీజు రాయితీ కల్పించిన సంగతి గుర్తు చేస్తూ కాపీ వినతిపత్రానికి జత చేసినట్లు కలెక్టర్ ,విద్యా శాఖాధికారి సత్వరం ఈ వినతి పై సానుకూల స్పందన ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్,జిల్లా టీయస్ జేయూ నేతలు పోతుగంటి సతీష్,గాండ్ల కిరణ్,జెల్లీ శ్రవణ్, మల్లారపు నగేష్ ,శెట్టి వెంకన్న,మిట్టగడుపుల మహేందర్,కేసముద్రం మండల అధ్యక్షులు మంద విక్రం, తాడూరి ఉమేష్ శర్మ,గంధసిరి యాకన్న,కందుకూరి రాజేంద్ర చారి,సతీష్,జన్ను శ్రీనివాస్,గందసిరి యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## సారూ... మీ సేవలు మరువలేనివి

**ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది.కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత 5సం "రాల నుంచి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన బాలచందర్ కు ఆప్యాయతతో వీడ్కోలు.నూతనంగా ప్రధానోపాధ్యాయులు పదవి బాధ్యతలు స్వీకరించిన మావురుగల్ల బసప్పకు ఘనంగా స్వాగతం పలికిన పాఠశాల ఉపాధ్యాయ బృందం.**





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడాపూర్ మండల పరిదిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో గత 5 సం"రాల నుంచి ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు చేపట్టి నేడు బదిలీపై అచంపేట్ పాఠశాలకు వెళుతున్న బాలచందర్ కు పాఠశాల అధ్యాపక బృందం ఆప్యాయతతో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినారు.అదేవిధంగా పరిగి ఆశ్రమ పాఠశాల నుంచి బడిలోకి కొత్తగా ప్రధానోపాధ్యాయులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన మావురుగల్ల బసప్పకు ఘనంగా స్వాగతం పలికి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినారు.ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న బాలచందర్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీలు అనేవి సర్వసాధారణం అన్నారు. గురువును మించిన దైవం మరొకటి లేదు,గురువులే నేటి ప్రపంచానికి విద్యా ప్రదాతలు,విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మార్గ నిర్దేశకులుగా ప్రతి ఉపాధ్యాయులు ఉండాలని అన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ పాఠశాల విద్యా అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. బాలచందర్ పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివని పాఠశాల తరుపున ఘనంగా వీడ్కోలు పలికారు. మాట్లాడుతూ పాఠశాల పురాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు.ఈ పాఠశాల ఆంగ్ల మాధ్యమ ప్రారంభానికి ఆజ్యం పోసింది కేవలం ఈ గురువులేనని అన్నారు.పాఠశాలపై మమకారం,విద్యార్థులపై ఆప్యాయత పాఠశాల భివృద్ధిలో ప్రతి ఉపాధ్యాయులు పాలుపంచుకునే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యార్థులకు బాల్యం నుండి ఓనమాలు నేర్పించి,విద్యార్థికి విద్య బాటలు వేసిన గురువుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోయించిన పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి**



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దగ్గరుండి ముగ్గు పోయించి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చిన వారందరికీ నేను దగ్గరుండి మొదటి విడత రెండో విడత మూడో విడతలు గా ప్రతి ఒక్కరికి గ్రామంలో బిల్లులు వచ్చే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటించాలి



శివంపేట ప్రజా గొంతుక న్యూస్,జూన్ 16: మెదక్ జిల్లా. తూప్రాన్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టాలని పెండింగ్ డీ ఏ అను వెంటనే ప్రకటించాలని, డి ఏ బకాయిలను ఒకే విడతలో ఇవ్వాలని , ఎన్నికల హామీలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయడం, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలి, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ ,రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ ,రంగా రెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలు స్వప్న శ్రీ, ఉమాదేవి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను చందర్, సంతోష్, చక్రవర్తి,కొలవేణు ,సంజీవ్, శేఖర్ కొండల్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి నగర్ లో ఓపెన్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 16,మన రామచంద్రాపురం డివిజన్ అశోక్ నగర్ మరియు జ్యోతి నగర్ మధ్యలో వేసిన ఓపెన్ డ్రైన్ వద్ద మరియు మిగిలి ఉన్న రెండు చిన్న రోడ్ ల గురించి సుమారు 35.00 లక్షలతో సీసీ రోడ్ పనుల నిమిత్తం శంకుస్థాపన చేసి పనులను స్థానిక అశోక్ నగర్,జ్యోతి నగర్ వాసులతో,ఇంజనీరింగ్ డిఈ నరేందర్,ఏఈ దివ్య తో కలిసి ప్రారంభించిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .అలాగే గతంలో బస్తీ దర్శన్లో అశోక్ నగర్ కాలనీ మస్జిద్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉంది అని తెలుసుకుని నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మంజూరు చేయించి త్వరలోనే పైప్ లైన్ పనుల నిమిత్తం శంకుస్థాపన చెయ్యనున్నము అని కార్పొరేటర్ గ తెలిపారు.వారితో కాలనీ అధ్యక్షులు శేష రెడ్డి,కలీమ్,మాజీ ఏఎంసీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్,పవన్,పాండు రంగ చారి,సంభాశివ రావు,వసంత్ రెడ్డి,నర్సింహా చారి,శంకర్,మల్లయ్య,నిషాద్ తదితరులు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025



# కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. పేదోడి కళ్ళల్లో ఆనందం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. కాంగ్రెస్ పార్టీ మండల్ సీనియర్ నాయకులు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ మాజీ వార్డ్ సభ్యులు గాజులపల్లి నరసింహ మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది ఇప్పటికీ కూడా కొన్ని గ్రామాలలో.. ఇందిరమ్మ రాజ్యంలోనే కట్టించిన ఇండ్లను ఇంకా మనము చూస్తున్నాం.. అదేవిధంగా హస్తం గుర్తు అంటేనే పేదోడికి అన్నం పెట్టే విధంగా ఉంటుంది మరియు ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం కావాలనే కోరిక ఏదైతే ఉంటుందో అది కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గణపురం రాజు, కావలి శ్రీశైలం తదితర ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## శ్రీ దుర్గా భవాని జాతరకు హాజరైన ఆవుల రాజిరెడ్డి చెరకు శ్రీనివాస్ రెడ్డి.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 16: మెదక్ జిల్లా.చేగుంట మండలం, చెన్నైపేట గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరకు శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గార్లను శ్రీ దుర్గా మాత భవాని జాతర ఉత్సవాలకు ఆహ్వానించిన గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజు, అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాద స్వీకరించడం జరిగింది. భాగ్యరాజు తిరుపూరు నాయకులని శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి దుర్గ మాత అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు మరియు గ్రామ ప్రజలందరికీ తాజా మాజీ సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 16, బి డి ఎల్ కాలనీ భారతి నగర్ ఎల్ఐ జి లోని యూనియన్ బ్యాంక్ వెనకాల రైమ్స్ అండ్ గేమ్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ మరియు బల్ల నర్సింగ్ రావు పాల్గొనడం జరిగింది ఆ యొక్క స్కూల్ యాజమాన్యం సురేష్ కుమార్ సాదరంగా ఆహ్వానించి శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది

## ఆదర్శంగా నిలిచిన బడుగు లక్ష్మయ్య కు సన్మానం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్భువనగిరి పార్లమెంట్ మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ కోఆర్డినేటర్ బడుగు లక్ష్మయ్య రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా 9 మండలాల కమిటీలతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామ కమిటీలను పూర్తిచేసి ఇతర నియోజకవర్గ నాయకులకు ఆదర్శంగా నిలిచారు.గతంలో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా పండుగలు నిర్వహించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా బడుగు లక్ష్మయ్య ను రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పిలిపించి సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ గుల్లపల్లి ఆనంద్ చండూర్ మండల్ అధ్యక్షులు ఎండి షరీఫ్ కొండాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ టిఎన్టియుసి నాయకులు మారోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విద్యార్థుల స్వాగత మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ స్థానిక శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్ వారి విశాల భారతి హై స్కూల్ నందు విద్యార్థుల స్వాగత మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను పాఠశాలకు సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందిస్తూ పూలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ వీసం చైతన్య క్రాంతి కుమార్ రెడ్డి శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చెన్నగోని ఆంజనేయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్,ఐసీడీయస్ సూపర్వైజర్ యాదమ్మ,డిసిసి ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు,జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైపాల్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు వడ్ల పద్మమ్మ, అనసూయ,తమ్మలి లత,డైరెక్టర్ నాగని ఎల్లయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, బాలకిష్టయ్య,అంబయ్య,కొడుదుటి బాను,నాగని మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మట్టిని కల్పించాలి చిక్కిరి శ్రీకాంత్

ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వాళ్లకు మాత్రమే మట్టిని గ్రామంలో తీసుకునే అవకాశం కల్పించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కేంద్రం లో గ్రామాలలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరైతే అర్హులుగా ఉన్నారో గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మాత్రమే మట్టిని కూడా సరఫరా చేయాలని మరియు కొంతమంది ఇదే అదనంగా చూసుకొని ఒక్క ట్రాక్టర్ కి 400 నుండి 500 వరకు తీసుకోవడం జరుగుతుంది పూర్తిగా ఇంటి దగ్గరికి వచ్చే వరకి 1500 వరకు ఒక్క టాక్టర్ మట్టికి ఖర్చు వస్తుంది దయచేసి ప్రభుత్వం వెంటనే దీనిపైన గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు ఎవరైతే నిర్మించుకుంటున్నారో వారందరికీ కూడా గ్రామం లోనుండి మట్టి తీసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు అలాగే ఈ యొక్క దళారులు ఎవరైతే ఉన్నారో.. 500 కు 400 కు మట్టి అమ్ముకుంటున్నారో... బయటి వారికి అమ్ముకునే సరే కానీ ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం ప్రభుత్వం సహాయం చేయాలని.. గ్రామంలోనే అవకాశం కల్పించాలని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

### పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి

# ఆన్లైన్లో దరఖాస్తులకు ఆహ్వానం

### నల్లగొండ జిల్లా జిల్లా కలెక్టర్...... ఇలా త్రిపాఠి



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:16కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాలైన పద్మ పురస్కారాలకు అర్హులైన వారి నుండి ఆన్లైన్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు.పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డులు భారతదేశంలో అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటని,ఈ అవార్డులను 1954 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని, ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. కళలు, సాహిత్యం ,విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వాణిజ్యం మరియు పరిశ్రమలు మొదలైన రంగాలలో విశిష్ట సేవలు అందించి విజయాలు సాధించిన వారికి ఈ అవార్డులు ఇస్తారని ఆమె తెలిపారు. జాతి, వృత్తి, లింగ బేధం లేకుండా అందరూ ఈ అవార్డులకు అర్హులని, 2026 సంవత్సరానికి ఇచ్చే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు సిఫార్సులను రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ ద్వారా స్వీకరించబడతాయని వెల్లడించారు. డాక్టర్లు శాస్త్రవేత్తలు మినహా ప్రభుత్వ ఉద్యోగులు ,ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు పద్మ అవార్డులకు అర్హులు కారని తెలిపారు.జిల్లాలో పైన పేర్కొన్న రంగాలలో అత్యున్నత ,విశిష్ట సేవలు అందించిన వారు జూలై 31 ,2025 లోగా రాష్ట్రపతి పురస్కార్ పోర్టల్ %ట్ట్రజూం://ఛ్ఝుతీసం.స్త్రశీజ.అఅ% ద్వారా పద్మ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని, ముఖ్యంగా మహిళలు ,షెడ్యూల్డ్ కులాలు, తెగలు, దివ్యాంగుల లో ప్రతిభావంతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లుకు భూమి పూజ

### ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గ వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం, ముజాహిద్ పూర్,రాంరెడ్డి పల్లి గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే టీ.డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలసని భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముగ్గ వేసి ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి సొంత ఇంటికల నెరవేరాలి అంటే అది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళల కేంద్రాన్ని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ లు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారచ్తీయ ప్రాచీన హస్తకళలు అద్భుత మనీ ట్రైనీ ఐఏఎస్ అధికారులు అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం టెక్స్ టైల్ పార్కులోని మినీ క్రాఫ్స్ హస్తకళల కేంద్రాన్ని ఐదు రాష్ట్రాలకు చెందిన సౌరబ్ శర్మ, సలోని చాబ్రా, హర్ష చౌదరి, కర్లాన్ చిగ్తి యాన్వి, కొయ్యడా ప్రణయ్ కుమార్ లు సందర్శించారు. భారతీయ ప్రాచీన హస్తకళలైనా బ్లాక్ ప్రింటింగ్ స్క్రీన్ ప్రింటింగ్ బాతిక్ ప్రింటింగ్, టై అండ్ డై పద్ధతిలో నూలు వస్త్రాలను తయారు చేసే పద్ధతిని పరిశీలించారు. తెలంగాణ క్యాడర్కు కేటాయించిన 2024 ట్రైనీ ఐఏఎస్ ల బృందం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణలో తెలంగాణ దర్శన్ లో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలో ఇక్కడికి వచ్చారు.పర్యావరణానికి హాని కలగకుండా నూలుతో తయారైన వస్త్రాలపై, ప్రకృతి నుంచి సేకరించిన రంగులతో తయారైన వస్త్రాలు ధరించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి సైతం మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు ప్రాచీన భారతీయ హస్తకళలకు పూర్వవైభవం తీసుకురావాలనే సంకల్పంతో టెక్స్టైల్ పార్కులో మిమి క్రాఫ్ట్ పేరుతో హస్తకళల కేంద్రాన్ని ప్రారంభించామని మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నామని ఈ కేంద్రం వ్యవస్థాపకుడు ఫ్యాషన్ డిజైనర్ కే కృష్ణమూర్తి వారికి వివరించారు. కేంద్ర నిర్వాహకురాలు పుష్పలత, మర్రి చెన్నారెడ్డి మానవ వరులు అభివృద్ధి సంస్థ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పెద్ద బోయిన, చేనేత జోలి శాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాణాల రామ్ రెడ్డి, మల్కాపురం పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## చిట్టినాడ్ యజమాన్యం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. చిట్టి నాడ్ సిమెంట్ యజమాన్యం ఆధ్వర్యంలో.. యొక్క అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఉన్నటువంటి ఆయిల శ్రీకాంత్ గౌడ్ డీలర్ దగ్గర ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది అని తెలియజేశారు ఆ యొక్క సిమెంట్ గురించి గ్రామంలో ఉన్న పెద్దలకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... నాకు ఉన్న పరిచయాల మేరకు నేను ప్రతి ఒక్కరికి కూడా ఈ యొక్క సిమెంటు గురించి తెలియజేస్తానని యజమానానికి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కోడలు పై అత్త మామ దాడి

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్ కోడలు పై దాడి చేసిన అత్తమామల పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన బిజిగిరి లక్ష్మీ భర్త తిరుపతి యొక్క అత్తమామలు అయిన బిజిగిరి లక్ష్మీ మామ బిజిగిరి బాలయ్య అనువారు భూమి విషయంలో గొడవపడి ఇంటి మీదకి వచ్చి కర్రతో తన తలపై బలంగా కొట్టగా తనకి తీవ్ర గాయం అవ్వడం జరిగింది. తీవ్ర గాయాలు అయినా కోడలు లక్ష్మి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.




# జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి యాదవ్ సోమవారం నాడు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి తనిఖీ లో భాగంగా ఫార్మసీ రూమ్, ల్యాబ్ మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆరోగ్యశాఖ సిబ్బందికి క్రింది విషయాలపై దిశా నిర్దేశం చేశారుఎన్సిడి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలన్నారు.అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించలన్నారు.లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలిఏసీఫ్ క్యాంపు పెట్టి,స్పుతుం సాంపిల్స్ సేకరించాలన్నారు. అవసరం అనుకున్న వారికి క్సరే తీయించాలన్నారు.ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని మాట్లాడారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అభయ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం,ఫార్మసిస్ట్ శ్రీధర్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ గౌరె కాపరుల సంఘం అధ్యక్షుడిగా కొనగంటి పల్లి శీనయ్య



మహమ్మదాబాద్ జూన్ 16 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడిగా కొనగంటి పల్లి శ్రీనయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని బీరప్ప ఆలయంలో గొర్రె కాపరుల సంఘానికి ఎన్నికల అధికారులు లావణ్య, నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా కురువ బీరయ్య, కార్యదర్శిగా బేడీ గోపాల్, డైరెక్టర్లుగా కావటి రాజు, కురువ చిన్న అంజమ్మ, పసుపుల దేవమ్మ, కొనగంటి పల్లి కృష్ణయ్య ఎన్నికైనట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తామని అధ్యక్ష, కార్యదర్శులు శీనయ్య, గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నేనేమైనా ఉగ్రవాదినా..? నక్సలైటునా..?

## షాద్‌నగర్ బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ




షాద్ నగర్. జూన్ 16(ప్రజా గొంతుక )తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కుంభకోణం ఇప్పుడు షాద్‌నగర్‌కి కూడా తాకింది. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్లు పోలీసులు ధృవీకరించారు. ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఫోన్ ట్యాపింగ్ పర్మిషన్ ఎలా.. ఎందుకు? గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఉగ్రవాదం, నక్సలిజం అనుమానాలతో విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. కానీ వాస్తవంగా రాజకీయ ప్రయోజనాల కోసమే ఇది జరిగిందని విశ్లేషకుల అభిప్రాయం.నంబర్ ట్యాపింగ్ గుర్తింపు,జూన్ 14న జూబ్లీహిల్స్ పోలీసుల నుంచి విచారణకు పిలుపు అందిన అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. నవంబర్ 15 నుండి 30వ తేదీ వరకు జరిగిన ఫోన్ సంభాషనల డేటా పోలీసుల వద్ద ఉందని ఆయన తెలిపారు. తన వ్యక్తిగత నెంబర్ 9618567566 ట్యాప్ అయ్యిందని స్పష్టం చేశారు."ఎంత పెద్ద వారైనా శిక్షించాలి" విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూలి,"నేను నక్సలైటు కాదు.. ఉగ్రవాది కాదు..! అయినా నాకు ఇలా వ్యవహరించడం భావ్యం కాదు. నా ప్రైవసీని దెబ్బతీశారు. ఎన్నికల సమయంలో అప్రాధానమైన కేసులు పెట్టారు. కుట్రపూరితంగా 8 కేసులు నమోదు చేశారు. ఎవరి ప్రమేయం ఉన్నా, ఎంత పెద్దవారైనా సరే, తగిన శిక్ష పడాలి."రాజకీయ ప్రభావంతో ఫోన్ ట్యాపింగ్?విష్ణువర్ధన్ రెడ్డి అప్పట్లో షాద్‌నగర్ బలమైన అభ్యర్థిగా ప్రచారంలో ఉండడంతో ప్రత్యర్థులు భయపడినట్లు సమాచారం. అందుకే ట్యాపింగ్‌కు పూనుకున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.ఓటమితో బయటపడిన స్కాంబీఆర్ఎస్ ఓడిపోవడంతో, కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అప్పటి ప్రభుత్వం ఆధ్వర్యంలో ట్యాపింగ్‌కు సంబంధించిన కొన్ని హార్ట్ డిస్కులు నాశనం చేసినట్లు సమాచారం.ప్రజా హక్కుల హననం తన భార్య, కుటుంబ సభ్యులు, మీడియా, నేతలు, కార్యకర్తలతో మాట్లాడిన విషయాలు గోప్యతగా ఉండాల్సింది గోప్యంగా విన్నారని ఆయన ఆరోపించారు. ఇది ఒక వ్యక్తి ప్రాథమిక హక్కుల హననం అని పేర్కొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మహమ్మదాబాద్ జూన్ 16 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా

మహమ్మదాబాద్ మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దిడ్డికాడి పద్మమ్మ అనారోగ్యం కారణంగా సోమవారం మరణించింది. కుటుంబ పరిస్థితులు గమనించి అదే గ్రామానికి చెందిన కుమ్మరి రామకృష్ణ బాధిత కుటుంబానికి 10,000 రూ. ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు

# అండూరు ఉదయ్ కుమార్ జన్మదిన వేడుకలు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 16:మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అండూరు ఉదయ్ కుమార్ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా బీసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# రైతు శ్రేయస్సు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం..




కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం రైతు వేదికలో వ్యవసాయ మండల అధికారి వీరస్వామి అధ్యక్షతన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతులతో ముఖాముఖి వీడియో కాన్ఫరెన్స్ సందేశ కార్యక్రమంలో రైతులతో కలిసి డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పెద్దపీట వేసిందన్నారు.రైతు పండించిన సన్నధాన్యానికి రూ.500 బోనస్, రైతు రుణమాఫీ,సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా ఎకరానికి రూ.12వేలు అందజేస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి,కుసుమ సముద్రం గ్రామ పెద్దలు కేశవలు,వడ్డే రాములు,అనంతసాగర్ మహేష్,కేశవులు,డ్యాగ శ్రీనివాస్,పానగారి శాంతయ్య,పుర యాదయ్య,శ్రీరాంలు,సత్యం,డైరెక్టర్ నాగని ఎల్లయ్య,నర్సిములు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, వెంకట్రాములు,సాయిలు,పులి యాదయ్య,పులి రాఘవేందర్, భైరం శేఖర్,తదితరులు ఉన్నారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ఎస్ ఎస్ వీల్స్, టైర్స్ షోరూం ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ , (జూన్ 16)సూర్యాపేట ప్రతినిధి: వినియోగదారుల మన్ననలను పొందినప్పుడే సంస్థ అభివృద్ధి చెందుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం 60 ఫీట్ రోడ్ సమీపంలో నిర్వాహకులు నంద్యాల నాగిరెడ్డి, రణబోతు సంజీవరెడ్డి, యల్క సైదిరెడ్డి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్ వీల్స్ అండ్ టైర్స్ షోరూమ్ ను బ్రిడ్జి స్టోన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ స్టేట్ హెడ్ వి,శశివదన్, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ కారు యజమానులకు సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ షో రూమ్ లో ఎలైన్మెంట్, బ్యాలెన్సింగ్, టైరు చేంజర్, నైట్రోజన్, సర్వీసింగ్ తమ ప్రత్యేకతని అధు నాతనమైన టెక్నాలజీతో కూడిన సేవలను అందిస్తామని తెలిపారు. కారు వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా సేల్స్ మేనేజర్ హర్ష, కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు మాలోతు చంద్రు నాయక్,నాగుల వాసు, ఆలేటి మాణిక్యం,చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గవర్నమెంట్ స్కూల్ కి ప్రైవేట్ బస్సు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ (జిల్లా పరిషత్ హైస్కూల్) ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం కొత్త స్కూల్ బస్సును ప్రారంభించారు.ఈ బస్సు పోరండ్ల,దుబ్బచర్ల,సుభన్‌పూర్, దిల్వార్ గూడా, షేర్ గూడెం భద్రాయపల్లె,సిద్ధాపురం వంటి పక్క గ్రామాల పిల్లలను కోళ్ల పడకల్ పాఠశాలకు రవాణా వసతులు లేనందున,పాఠశాలకు టైం రాలేకపోతున్నారని స్కూల్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు సమన్వయం చేస్తూ ఏదైనా సహకారం అందించాలని తెలియజేశారు.ప్రైవేట్ పాఠశాలలతో పోటీగా,కోళ్ల పడకల్ ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు %-% డిజిటల్ తరగతులు,కంప్యూటర్లు,శుభ్రమైన వాష్‌రూమ్స్,మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్ %-% అందుబాటులో ఉన్నాయి. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గు చూపకుండా,స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యనందించాలన్న లక్ష్యంతో గ్రామ పెద్దలు,యువకులు, ప్రజాప్రతినిధులు కలిసి బస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నందిగామ నర్సింహా,హన్మగాళ్ల చెందయ్య,ఇప్పలపల్లి నారాయణ రెడ్డి,ఐతావాదా నర్సింహా,ఆవుల మల్లేష్,చేపంగి ప్రవీణ్, సంఘం భాస్కర్ గౌడ్,సోలిపేట అనంత రెడ్డి,ఎల్కటి రఘుపతి,కట్టెల శేఖర్,నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.స్కూల్ టీచర్ల బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల సంక్షేమం పట్ల తమ కృతనిశ్చయాన్ని వ్యక్తపరిచారు.మన ఊరిలోని స్కూల్‌ను మనమే అభివృద్ధి పరచుకుందాం అనే నినాదంతో గ్రామ ప్రజలు చొరవ తీసుకోవడం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# క్రీడా మైదానం కొరకు 5 ఎకరాల స్థలం మంజూరు...

స్థలాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు



ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల కోరుట్ల పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఇటీవల జువ్వాడి రత్నాకర్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా క్రీడాకారులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు క్రీడాకారులు క్రీడా మైదానం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు క్రీడా మైదానం మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు అందులో భాగంగా కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద క్రీడా మైదానం కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించారు ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు స్థలాన్ని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 17 జూన్ 2025

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి...

## ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి






ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పట్టణంలోని 17,18 మరియు 26 వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని మరియు వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు

ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపినారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టదంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది మరియు వార్డు ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# మున్నూరు కాపు కులానికి చెందిన ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలి...

## జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ ఆద్వర్యంలో వేములవాడ రోడ్డు లో గల హనుమాన్ దేవాలయం నుండి నంది చౌక్ గాంధీ రోడ్డు వెంకటేశ్వర స్వామి దేవాలయం గడి బురుజు డైమండ్ హెూటల్ కొత్త బస్టాండ్ కార్గిల్ చౌక్ మీదుగా నంది చౌక్ వరకు నిర్వహించి అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మంత్రి వర్గ విస్తరణలో మున్నూరు కాపులకు జరిగిన అన్యాన్ని నిరసిస్తూ కోరుట్ల పట్టణంలో వివిధ మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నారు కాపుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ చెదలు సత్యనారాయణ తో పాటు మున్నూరు కాపు వివిధ సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ విద్యార్థి మహా గర్జన పోస్టర్



మహబూబ్ నగర్ జిల్లా జూన్ 16 ప్రజా గొంతుక న్యూస్జూన్ 20 న ఇందిరా పార్క్ లో నిర్వహించే నిరుద్యోగ విద్యార్థి మహాగర్జన పోస్టర్ ను మహబూబ్ నగర్ జిల్లా లైబ్రరీలో విడుదల చేసి జిల్లా లైబ్రరీ నుండి వేణుగొండ రహదారి వరకు ర్యాలీ నిర్వహించి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చిన నిరుద్యోగుల హక్కుల వేదిక అధ్యక్షుడు అశోక్ సార్. ప్రత్యూష .కయ్యు వెంకటేష్ .దామోదర్డిమాండ్స్ 1)జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి చట్టబద్ధత కల్పించాలి 2) కాళిగా ఉన్న పోస్టులన్నింటినీ వెంటనే భర్తీ చేయాలి 3) 46.29జీవోలను రద్దు చేయాలి 4) 7వేలకు పైగా ఉన్న జీపీవో పోస్టులను భర్తీ చేయాలి నిరుద్యోగులను ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలి

# ప్రజల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం....

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల, సుపరిపాలన, సేవ, పేద సంక్షేమం కోసం తీసుకు వస్తున్న పథకాల గురించి మండల స్థాయి సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరు కావడం జరిగింది వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ 11 సంవత్సరాలలో మన దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి . మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, మిన్నలపురం జలంధర్, యువ మోర్చా మండల అధ్యక్షులు కక్కర్ల గణేష్, మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, జూకంటి గణేష్, పరంధాములు, సీతారాములు, తదితరులు మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం



ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 16)మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పొడిచ న్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్,ఉద్యానవన శాఖాధికారి ప్రతాప్ సింగ్,మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్,అసిఫ్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,రైతు నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలని సదుద్దేశంతో అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రైతాంగానికి భరోసా కల్పించే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ సలహాలు సూచనలతో జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అధిక లాభం వచ్చే విధంగా ఆధునిక వ్యవసాయంపై సలహాలు సూచనలు అందిస్తారని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

# బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్, (జూన్16) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని డిమార్ట్ పక్కన ఎల్ ఎస్ బేకరీలో ఆదివారం సాయంత్రం తమ భార్య జన్మదినం సందర్భంగా భార్యతో కలిసి ఎల్ఎస్ బేకరీలో కేక్ కొనుగోలు చేశానని కేక్ కట్ చేసి కేక్ తిన్న అనంతరం వాంతులు విరోచనాలు అయ్యాయని అస్వస్థకు గురి కావడంతో వెంటనే ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి తరలించానని ఈ విషయాన్ని ఎల్ ఎస్ బేకరీ నిర్వాకుల దృష్టికి తీసుకెళ్ళగా ఎలాంటి స్పందనలేదని ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్, పోలీస్, అధికారులు స్పందించి బాధ్యులైన బేకరీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం సీతారాం పురానికి చెందిన బాధితురాలు భర్త వజ్రపు నరసింహ సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భార్య గర్భవతి కావడంతో ప్రసవం అనంతరం పుట్టబోయే బిడ్డకు, తల్లికి గాని ఏదైనా హాని జరిగితే బేకరీ యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పట్టణంలోని బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పరిశుభ్రమైన ఆహార పదార్థాలు విక్రయించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# సూచనలు మేలు..నిధులు జమ




ప్రజాగొంతుక( పాపన్నపేట్ జూన్ 16)జిల్లా లోని 2 లక్షల 26 వేల మంది రైతులకు రూ. 140 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.పొడ్చన్ పల్లి రైతు వేదికలో సోమవారం ఏర్పాటు చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన మెదక్ ఎమ్మెల్యే రోహిత్,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తో కలిసి పాల్గొన్నారు.

# జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డే తో జగదీశ్వర్ గౌడ్ సమీక్ష



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఐఏఎస్ హేమంత్ భోర?డే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా వచ్చేది వర్షాకాలం కనుక డ్రైనేజీ, రోడ్లు, సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏమైనా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు, అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.

# అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాగొంతుక) : మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.

# భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు శంకుస్థాపన



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాగొంతుక) : రూ.1 కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే గాంధీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ల పరిధిలోని మసీదు బండ సుమధుర హారిజన్, శ్రీ రామ్ నగర్ %బా% బ్లాక్ రాఘవేంద్ర కాలనీలలో రూ. 1 ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి(%ఖ+ఆ%) పైప్ లైన్ నిర్మాణ పనులకు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల మేనేజర్ సందీప్, నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.